విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

102763

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | సెప్టెంబరు ౩ వ తేదీ ౧౯౩౬ గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ | తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. | సంచిక ౩౬

ఫా. శ. ౧౩౪౫ — శ్రీధాత సం॥ అధికభాద్రపద బ॥ ౨ గురువారము. — ౨౦ మెహరు ౧౩౪౫ ఫ.

చిన్నకథల లక్షణములు

నందగిరి వెంకటరావుగారి ఉపన్యాసము

అఖిలాంధ్ర కథకుల సమ్మేళనములో చదివినది

మనవాఙ్మయంలో ఏరూపంతోనైతే నేమి, చిన్నకథరచన వున్నకాలంనుంచీ వుంది. చిన్నకథకాలం రెండువిభాగాలుగా విభజించవొచ్చు: "సాహితి"కి పూర్వం మాసపత్రికగావున్న "త్రిలిజ్గ"పత్రికకి పూర్వాపరయుగాలు. పూర్వయుగపు వాఙ్మయానికి కాశీమజిలీలు మదనకామరాజుకథలు, శుకసప్తతికథలు, ఉదాహరణాలు. కాశీమజిలీలపేరు మనం [illegible]టూ చేస్తుంటాము. మదనకామరా[illegible] అప్పుడప్పుడు చెప్పుకుంటూవుంటాము కాని [illegible] కథలనుగురించి ఎప్పుడోకాని వినం. [illegible] స్తే. ఇప్పుడు కొంచెకథలు చదువు[illegible]చే చదువువాళ్లలో సగంమంది [illegible] కైనా వినివుండరు. కారణం ఆకథ [illegible]పేరు తలచుకుంటేనే ప్రియురాలిపేరు తలచుకున్నట్టు వొళ్లు పులకించి నాలిక తడబడుతుంది; పూర్వవాఙ్మయంలో అభిమానం వున్న మనపెద్దలకి వాటిపేరెత్తటం గౌరవప్రదం కాదనుకోటం బహుశా రెండవకారణం అయివుండొచ్చు. ఆకథలని ఏకున్నా చదివినవాళ్లు మన పెద్దలే. [illegible] నిశితంగా ఆకథలని [illegible] కుప్పలని పోషించి అందచందాలు లేకుండా చేసినట్లు చప్పగా ప్రకటిస్తున్నారు. ఇప్పటికీ ఆకాలపు కథలన్నిటిలో శుకసప్తతికథకే అధికప్రియత్వమనటం అబద్ధం కాదు.

చిన్నకథయొక్క రెండోయుగం త్రిలిజ్గపత్రికలో ఆరంభమవుతోంది. ఈకాలంనాటికి ఆంగ్లవిద్య దేశంలో బాగా వేళ్లునాటుకోంది. పాశ్చాత్య వాఙ్మయంతో మనవాళ్లకి బాగా పరిచితి కలిగింది. ఆవాఙ్మయాలని చదివి చూచి తిరిగి ఇంట్లోకిచూస్తే మనవాఙ్మయంలో మక్కువ రసవత్తరమైన స్వరూపమే లోపంగా కనబడ్డది. అది చిన్నకథ. చప్పన చేలు [illegible] ఆలోపాన్ని పూర్తి చేయటానికి త్రిలింగ మొదలయిన పత్రికలద్వారా ప్రయత్నం ప్రారంభించారు. పాశ్చాత్యవాఙ్మయ సంపర్కంగల కొందరభిమానులు ఆకృషి ఫలింతగా [illegible] హనుమంతరావుగారి "మల్లికాగుచ్ఛము", అక్కిరాజు ఉమాకాంతముగారి "త్రిలింగకథలు". కాని ఆకాలం [illegible] "త్రిలిజ్గ" ఆగిపో[illegible] [illegible]

విధస్వరూపాల వికాసానికి కారణమైనట్టే చిన్నకథ విజృంభణానికికూడా ఎరవువేశాడు ఈ కొత్తబిడ్డ. కేవలం పద్యాలని, కథలని పంపించటానికే "సాహితి" పెట్టాడు. నాలుగయిదుఏండ్ల కాలంలో కావలసినన్నికథలు ఉదయించేశాయి. ఇప్పుడు పేరెన్నికగల కథకులలో చాలమంది— చింతాదీక్షితులు, మునిమాణిక్యం నరసింహారావు, గుడిపాటి వెంకటాచలం, మొక్కపాటి నరసింహశాస్త్రి మొదలయినవాళ్ళందరూ మేలిరకపు వేద్యాంధ్రనిపేరవచ్చింది తల్లావఝ్ఝలవారి మాగాణిలోనే. కొన్నాళ్ళకి "సాహితి" ఆగిపోయింది. అయినా అదివాకు బయలుదేరిన కథకులే దేశమంతటా విత్తులుచల్లారు. ప్రతిచోటినుంచీ కుప్పలుకుప్పలుగా పుట్టుకొచ్చాయి కథలు. ఇప్పుడు మనచిన్నకథఅంటే సస్యశ్యామలం గావుంది.

కొంత విదావంగా ఆలోచిస్తే వాఙ్మయములో చిన్నకథ అవసరము, దాని ప్రాముఖ్యతా బోధపడుతుంది. ఇప్పుడు దేశంలో ప్రకటింపబడుతోన్న పత్రికలలో కథలని ప్రకటించనిపత్రికయేదో చూపండి. తుదకి దినపత్రికలుగూడా ప్రకటిస్తున్నాయి. అంటే కొన్ని కుర్రవాళ్ల సంతృప్తిదానికి కిష్టమైనకథనొకటైనా ప్రకటిస్తే పరవాలేదని సహిస్తూన్నట్లు నటిస్తారు మనభాషాకోవిదులు. పత్రికా సంపాదకులుకూడా ఏదో ఒకకథను ప్రకటించి పాఠకులపట్ల ఉపకారం చేసినట్లు ఉదారత్వం నటిస్తారు. కాని నిజానికి ఈపెద్దలసహింపు ఈసంపాదకుల ఉపకారం వొట్టిభ్రమ. కథలు ప్రకటించకపోతే ఎంత మంచిదయినా పత్రిక బ్రతకదు అసలు. కొన్నిపత్రికలు "ఇకముందు మేము కథలు ప్రకటించము" అని పెద్ద అక్షరాలలో ప్రకటించికూడా మళ్లీ రెండువారాల తరువాత కథలు ప్రకటించటానికి ఉపక్రమించటమే ఈవిషయాన్ని బలపరుస్తోంది. ప్రజాసామాన్యానికి అవసరంలేక ఏరాజో కోరడో పడేసే మనువర్తిమీద ఒకకే పత్రికలు పట్టవర్తనాలు ప్రకటిస్తేగూడా నడుస్తాయి, అవిషయం వేరు.

ఎందుకింత ప్రాముఖ్యత ఈచిన్నకథకి? పనికి[illegible]కలు అవికేవలం కల్పనలని తెలిసికూడా కథలంటే చెవులుకోసుకొంటారు. నలుగురుచేరి ఏదో తమసాహసకృత్యాలు చెప్పుకొంటూవుంటే చెవులు యిక్కరిస్తారు. పండితులు ప్రబంధకావ్యాల్లోని, [illegible] కథలని చదివి ఆనందిస్తారు. [illegible] నిద్ర [illegible]టూ రాత్రులకురాత్రులు నవలలుచదువుతూ గడుపుతారు. ప్రపంచంలో ఏమానవులలోనే ఒక గేహతలు, విడాకులు, ప్రణయగాథలు, లేచిపోవటాలూ అన్నితమతో సంబంధంవున్నట్టే ఎవరిగా చదువుతారు కొందరు. మరి యీ వ్యామోహానికి ఏమిటి అర్థము. విషయంఏమిటంటే ప్రపంచంలోని అనుభవాలన్నిటిని పొందాలనే తృష్ణ ప్రతివ్యక్తికీ నైజగుణం. అట్లాంటితృష్ణలేనివాడు మనుష్యుడు. కాని ప్రపంచాన్ని ఏమాత్రం విశాలంగా అనుభవించటానికి వీలులేదు. ఒక్కజన్మలోని సమయంకూడా చాలదు. అందుచేత ప్రత్యక్షంగా చేసేకాక మనసులో కూడా అనుభవించి సహజమైనతృప్తిని, హాయిని పొందుతాడు, ఒకాను ఒకాయనతలతీసుకుపోయినాడని పత్రికలోచదివి ఆ తలతీసుకపోయినవాడు తనఅయినట్టు అనుభవిస్తాడు. ఒకాస్త్రీ మనుచరిత్రచదువుతో ప్రవరాఖ్యుడు వారటి పూజ్యుడు తనకేతటస్థపడినట్లు, ఆవరూథిని విరహబాధలం తా అనుభవిస్తోంది. ఇంట్లోని ప్రతిమనిషినీ, తనస్తుపుని సీదుసుకుంటోంది. ఎవరెగని నిరాని అనుభవిస్తోంది. తిరిగి ప్రవరాఖ్యుడిరూపంతో గంధర్వుడు వరూథినితోకలిసేపుట్టించడపుతో తన జన్మసాఫల్యంఅయి ఇహజీవితంలో ఏవి పొందన్నట్టు వరూథిని అనుభవించిన బ్రహ్మానందాన్నంతా తనదిలాగే పాఠకురాలు కళ్లుమూసుకొని హృదయం స్తంభించిపోయేట్టు అనుభవిస్తూంది. హా అంటుంది. నవలచదివితేగాని అంతే. ఒకనవలచదివేవరకూ ఒక్కజన్మయిపోయినట్టుంటుంది. దాంట్లోని వ్యాపల సుఖాలన్నీ పాఠకుడుగూడా పంచుకొని అనుభవిస్తాడు. చాలాసార్లు ఆఅనుభవంవల్ల తన కృష్ణంకూడా మాపుకొంటాడు. అయితే ఈ వాఙ్మయరూపాలన్నిటిలో చిన్నకథకి వున్న ప్రత్యేకం. కావ్యాల్లోనికథని సంస్కృతపురాణాల్లోంచి సేకరించి వ్యాకరణపు మళ్లీ చెడిరేపి అనుభవించడం అందరికీ చేతగాదు.

గణికత హెచ్చిపోయిన ఈ రోజుల్లో నవలను చదవటానికి తీరుబడి అవకాశంవుండుటంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాఠకులకు అవసరంలేక కొన్ని నిమిషాల్లో కావ్యంఇవ్వగలంత అనుభవం ఇవ్వగలది చిన్నకథ. మన కవిత్వం నిర్మాణమూ బంగాలెగించి సంస్కృతంతో నేరుపడి బండి బాడికకూడా అగ్రమయ్యింది "చలి మోహనరంగా" "కొద్దిపాట"లు పూర్తిగా జన సామాన్యంలోకి వొచ్చేస్తేనప్పు భవిష్యద్వాఙ్మయంలో కవిత్వంబుడికట్టుకొని వుండిపోతోంది. ఇప్పుడు సంస్కృతంవున్నట్టు, జనసామాన్యానికి కావలసినదల్లా చిన్నకథ. తరువాతనవల. వొక్క మనవాఙ్మయంలోనే కాదు. ప్రపంచంలోని వాఙ్మయాలన్నిటలో చిన్నకథకి బంగారంలాంటి భవిష్యత్తువుంది.

చిన్నకథకంటే స్థూలీకరించిన నవలకాదు. నవలలోని ఒక ప్రకరణంగూడా కాదు. నిజానికి వాహవిధంగా నవలకీచిన్న కథకీసంబంధమేలేదు. నవల ఒహపూర్తి జీవితం వాలటించి. చిన్న కథ జీవితంలోని వొహఘట్టం. కథలోవుండాల్సింది ఒకే అంశం. ఎన్ని సంగతి సందర్భాలు సృష్టించినా అన్ని ఆముఖ్యమైన అంశముకింద ఆధారపడవలసిందే. కాని ఆఒక్క అంశమే ఆఒక్క ఘట్టమే జీవితానికంతకూ మెరుగుపెట్టేలాగు వుండాలి. తక్కినకథలంతా ఆఅంశానికి రంగుతెచ్చేఅట్టు అల్లుకోవాలి, ముఖ్యకథకు సంబంధించని విషయంకానిది చివరికి ఒహమాటకోసి చిన్నకథలో వుంచకూడదు. ఆముఖ్య అంశానికి లోటుకలగకుండా శివిచేయటానికి వీలున్న ఒకశబ్దముగూడా కథలోవుంచే తీసివేయాలి. కథావస్తువుని నిర్ణయించటం, కథఅల్లటం, పాత్రలనిర్ణయించటం, సంభాషణ సృష్టించటం మొదలయిన సామగ్రిని టెక్నిక్ [Technic] అంటారు. కవిత్వంలో మెరుపులాంటి భావానికి శైలి, ఛందస్సు, తేలికించినపుడు ఆశేయం మాసిపోక కలకాలం నిగనిగలాడినట్టే, కథలోకూడ మంచి టెక్నిక్ తో జాతిమతలింగానికి అతీతమై ప్రపంచంపాతం అవ్వేదనకలిగించే కథలుకొన్ని మహాకథకుల కొందన్ని చిరకీర్తులనుగా చేశాయి. ప్రపంచములో వివరాలుమారి సామ్రాజ్యాలు తలక్రిందులయినా, ఆకథ, అకర్షణీయంగానే వుంటాయి. గాలిసవర్తిగారి "క్వాలిటీ", మపాసాగారి "డంప్లింగ్", టాగూరుగారి "కాబూలివాలా", శరత్ గారి "హార్ట్ అవర్" గుడిపాటి వెంకటాచలంగారి "జానకి" ఇట్లాంటివి. ఇట్లాంటి కథలని యిప్పిదంగా రాయాలని చెప్పటం కష్టమే. కాని ఈమహాకథకులుగూడా తొలాల్ల టెక్నికని భాగా గమనించినవారే. ఈ టెక్నికని శాస్త్రశ్రద్ధతో గమనిస్తే మనదేశంలోని ఏపత్రికయినాసరే కండ్లకద్దుకొని ప్రకటించే కథలనివ్రాయొచ్చు. గొప్పవాళ్లకథలు విరివిగా చదివితే ఈటెక్నిక్ అవగాహనంఅవుతూంది. అయినా కొంతవరకు ఈయూ టెక్నిక్ ఇవమిత్థమని చెప్పగలముకూడా.

కథ ఆరంభించడానికిముందు కథావస్తువు [థీము] ఏర్పరుచుకోవాలి. అంటే దేన్నిగురించి కథవ్రాయటం. వస్తువుఎట్లా వొస్తూందిఅని చాలామందికిప్రశ్న. అదిఅంత పొద్దుపొందిగాదు. కావాలని మనసులోఉంచేసరి ఊరికే నేవస్తూంది. సాధారణంగా మనంవీధివెంట వెడ్తోంటే మనకుతెలీకుండానే ఒహకథావస్తువు మనబుర్రలోనికి వొస్తోంది. ఉదాహరణంగా—మనం వీధివెంట వెడ్తోన్నాం అనికోండి, ఒహమోటుబహాయికుమయిఏళ్ల అమ్మాయితో వయసుతీరగి నగద్దుపసాహెబు పరియాచకాలు అడ్తోఉంటాడు. తొలిలోల్ల ఆఅమ్మాయి నిండుయవ్వనం పొంగిపొర్లే నల్లనిశరీరం, అలంకరణ శౌచ్యం, నవ్వుముఖం పద్యాలంపుడని ఆకర్షిస్తాయి. ఆసాహెబు ఆమెధనికోడని తడ్తోంది. అతనా వయసువాడుకాడు, అందమూలేదు, మరిఆమె ఎందుకింతనిచానికి కౌడికట్టింది, డబ్బుకోసమేమో, డబ్బులేకపోతే ఆమెబతకలేదేమో! చాలు. ఇదేథీము. ఇహ దాన్ని ఒట్టి కథఅల్లటంవుంటుంది. ఇదిఇట్లాగేవుండాలని నిర్ణయించడానికి వీలులేదు. ఇదేథీముతో ఎన్నోరకాల కథలుఅల్లవొచ్చు. పదిమంది ఒకథీముతోనే కథలువ్రాస్తే పదిమంచి కథలు తయారవుతాయి. ఈకథరాస్తే సాధారణంగా చదువుతున్న వాళ్లే చదువుతారు కొట్టుకకథలోని ముఖ్యపాత్రని విద్యాగంధంగలమనిషిగా ప్రవేశపెడితే ఎక్కు అకర్షిస్తోంది. కాబట్టి అంచేత ఈకథానాయకుడు ఒహముసలమ్మకేలోని నికొత్తవారు భార్యపుట్టింట్లోవుంటే ఇక్కడికి వెళతాడు. ఒహనాటిప్రదయం ప్రొద్దుటికి షికారువెళతాడు. అక్కడవాడోటుసగ్గిరగా ప్రవహించే కాలవలోంచిరిళ్లలో తడుపుకుండా చీరలతోడ పైకి యెత్తిపట్టుకొని వయసు జరిగిన సాహెబుతో ఆఅమ్మాయి నవ్వుతోవొస్తుంది. అఅమ్మాయితో కథానాయకుడు పరిచయం కలుగజేసుకుంటాడు. వొట్లోకిపోతాడు. అక్కడ అనేన్నికొత్త విప్పలు పెడ్తోంది. చివరికి ముట్టకోనిస్తూంది. కాని "రాత్రికేవిద్యం లేవు; ఏమయినాయిస్తేవొప్పుకుంటా" నంటుంది. మనవాయసడి ప్రాణంచివ్వక్కనుంటూంది. "డబ్బుకి గడ్డితినేమనిషి" వని వొహఅయిదు రూపాయిలనోటు దేవిజబెల్లదానికి ఉద్యుక్తుడవుతాడు. కాని ఆమె బిచ్చంగాఇట్లాడబ్బు సాతరించలేక ఏడుస్తూంది. తనపూర్వగాథ చెబుతూంది. ఆమెపని దేనేభ్యాక్టరీమేస్త్రీ దుష్బుద్ధిచూపితే ఇమెఅతనికల బద్దలుకొడుతూంది. అంతటిలో పోలీసు కొట్టులోవేస్తారు. ఆమెపోలీసుకి వశమయితే వొదులుతామంటారు. ఆమె వొప్పుకోదు. రామదాసు నరకశిక్షించిన రాముడు, గజేంద్రుని రక్షించిన విష్ణువూ ఎవరూ మొర ఆలకించి ఆమెచెరవిడిపించరు. చివరికి ఆమె అనుకుంటూంది. "ఆదేవుడుకూడా నన్ను రక్షించకపోతే నేనే నన్నొందుకు రక్షించుకోకూడదు" అని వొప్పుకుంటూంది. చెరవదులుతూంది. తానుచెరలో వున్నంతకాలం హాయిగా నిద్రపోతూన్న ఆమెభర్త, సంఘమూ, శుష్కప్రియాలుపలుకతారు. ఆమె వెడ్డకటంబం పోషించాలి. అగాలిపరపోదు. అందుచేత ఉపవృత్తిగా ఈవృత్తి వొప్పుకొంటూంది. ఇట్లా కథ సంపూర్ణమవుతూంది. కథ ఎంతోరక్తికడుతోంది. ఇదే గుడిపాటి వెంకటాచలంగారి "మోడిక మ్మాయి." ఇట్లాగే ఇంకోకథ వైష్ణవమే రసికత్వానికి పుట్టినిల్లు, వైష్ణవనిత చక్రీదేవ అవతారం కొలకల్లు చక్కినిమ్మక్క అముక్కపైవరెండు విల్లుబొల్లాగా కలుసుకొన్న కనుబొమ్మల దగ్గరనుంచి విశాలమైన నొసటిమీద సన్నని కనూరినామం. పండుటాకులలాంటి చెంపలూ, ముత్తైపుదలిక, పెద్దబట్టువార, కథమట్టే అకర్షిస్తాయి. అట్లాంటి ఆమెతనకి తటస్థపడితే అని వూహించుకుంటాడు. ఇంట్లోనిభార్య, ముద్దులుకులుకేలోడుకూ జ్ఞాపకంవొస్తారు. ధైర్యం చాలదు. తన బ్రహ్మచారిస్నేహితుడు జ్ఞాపకం వొస్తాడు ఆమెని అస్నేహితుడికి అంటగట్టాలనుకొంటా ఇదివొస్తువు. దీనిలోకథ అల్లుతాడు. భార్యకోడుకుతో జీవితం గడుపుతోన్న వొహ గృహస్థునియింటికి వొహ స్నేహితుడు వొస్తాడు. ఈకుటుంబంలో వైష్ణవయువతి తాయారమ్మ చనువుగావుంటుంది. ఆస్నేహితుడు తాయారమ్మని అకర్షిస్తాడు. సిరా సమయానికి ఈకథ అగ్నిహిణి కనిపెడ్తూంది. ఆమె కనిపెట్టిందని స్నేహితుడు తెలుసుకొని ఆమెముఖం చూపటానికి భయపడి ఒకనిమిషంకూడా ఆగకుండా ప్రయాణంకడ్తాడు. ఆరాత్రికోసంఎంతో ఉవ్విళ్లూరుతూన్న తాయారమ్మకి ఆరాత్రి శివరాత్రిపుతోంది. ఈకథని ఎంతో అందంగా నొశ్లపుబుకరించేఅట్టు అల్లుతాడు కథకుడు. ఇదే తిల్లావజ్ఝల అన్నగారి "అచార్యుకి జొరము" ఈకథలో మొదటికథలోని మల్లెపంచేకముకేసు. జీవితములోని వొహఘట్టాన్ని చెప్పటంబిట్లాగే మునిమాణిక్యం నరసింహారావుగారి కథల్లోకూడా సందేశం అక్కెగొస్తుదికాదు. మామూలిసంసారం దొడవ కొవా ఒహగృహస్తుకి తటస్థపడేఘట్టాలే. ఒహగృహస్థు తానుకొనితెచ్చిన వొస్తువులన్నిటినీ ఏదో వొహ వంకతో తిరస్కరించే భార్యవుంటూంది. దీన్ని వస్తువుగా తీసుకొని కథఅల్లుతాడు ఒహకథకుడు. ఒహకుటుంబములో బి. ఏ. చదివిన భర్తకొనితెచ్చిన వొస్తువులన్నిటికీ ఎక్కువధర తగిలేస్తాడని గోలపెట్టడం భార్యకి అలవాటు. భార్య మెచ్చుకోవడకదా అని భర్త వీధి వీధీ తిరిగి ఎంతోపరీక్షించి కొంటుంటాడు. ఏది తీసుకొవొస్తాడు. అయినా భార్య, "అబ్బే, ఇన్నేం పకోయలు కట్టెగా రాళ్లలాగున్నవి కసపక్కనవి. యెంతకామీకు టోపివేశాడు. నీతమ్ముకొన్నది యెంతొవున్నవమటొన్నారు! నేతిముక్కలు మూరపండి తేలెన్నలాగ వుంటుంది" అంటుంది. అంతటితో ఆగక యెంతకుతెచ్చారని అడుగుతుంది. భార్యఇట్లాంటిదికాదాని అక్కడికి అర్ధరాత్రిగంగించి అర్ధవాలలాకు నవాసేరు తెచ్చానంటాడు. దానిపైన "అయ్యయ్యో" అర్ధవాలకే నీతమ్ముడు అన్నరకే కొన్నది. ఇంకేంపంసారం. "ఇంకెన్నడు పుఆని సాధింపు మొదలుపెడుతోంది. భర్తకి ఆరకొలిమంట పెట్టికోస్తోంది. తగినశాస్తిచేయాలనుకొంటాడు. "రేపు నువ్వేఅంగడీకెళ్లి కావలసినవస్తువులు కొనుక్కోరా" అంటాడు, మరునాడు ఇంట్లోనిపురవాళ్లెంటబెట్టుకొని అమ్మగారు బయలుదేరుతుంది. ఒక్కొక్కవస్తువుకోసం వీధివీధులు కొళ్లు వాచేటట్టు తిరిగి చీకటపడేవరకూ తిరిగివొస్తూంది. తెచ్చిన వస్తువులన్నీ భర్తముందు ప్రదర్శించి ఎంతచౌకగా తెచ్చానో చూడుమని గర్విస్తుంది. దీపంపెట్టగించటానికి వుల్లగిరి లేమండదు. చివరకి అగ్గిపెట్టెసాంతం అయిపోతుంది. చివరకిఉప్పంతా అట్లాంటివెటిటే, పొయిలో కరపాయిలుమండదు. పొట్లాలన్నీ యిట్లాగుండటం. ఇట్లాంటివే తెచ్చినవొస్తువులన్నీని భర్త కిందరఅవకుండా తనలోతాను నవ్వుకొంటాడు. కోపవర్ధమైనభార్య ఉపరోధనం, అదీ భర్తముందు, సహించలేక ఏడుపులోనికి దిగుతుంది. చివరకి భర్తఆమెనిదగ్గరతీసికొని ఓదార్చిందాల్సి వొస్తుంది. ఆమె తెచ్చిన వొస్తువులన్నీ బయటపడవేసి మళ్లీ తెప్పిస్తాడు. సందేశం యేమీలేకున్నా కథ చాలాయిరస్తుంది. ఇది మునిమాణిక్యంగారి "మాకాంతం"

అలా పరిశీలించిచూస్తే చిన్నకథకి వొస్తువు, కథ రెండుముఖ్య అంగాలుఅని తేలింది. కాని ఈరెంటిలో కథకి యెక్కువప్రాముఖ్యత యివ్వాలి. వొస్తువుఅల్ప గొప్పదికాకున్నా కథని నైపుణ్యంతో అల్లితే చిన్నకథ మనోహరంగా ఉండితీరుతుంది. అట్లాగాక వొస్తువుకి ఎక్కువప్రాముఖ్యతయిచ్చి, కథకథయందు అశ్రద్ధచేస్తే అదొహ చిన్నకథగాక ధర్మోపదేశంగా తేలుతూంది. ఈనాట్లి కొత్త హరిజనసమస్య, స్వదేశీ ఉద్యమము, స్త్రీవిద్య, స్త్రీల అర్థికసమస్యా ఇటువంటి వొస్తువులతో వొస్తోవున్న కథల్లో వొస్తువుకతగిన కథలేకపోవటంబట్టే చవిమసలని విసుగిస్తాయి. కేవలం ఉపదేశకమయినది అని అవలంపదేస్తాం. వ్యాపారాశ్తే చదువరని. చిన్నకథయందు అభిమానముమన్న జనసామాన్యాన్ని మోసగించడానికి పన్నిన పన్నాగం. చంటిపిల్లవాడు మందుతాగకపోతే చక్కెరలో మందుకలిపి, మందుకాదు చక్కెరఅని బుజ్జగించి తాగించినట్లు అట్లాకలిపితే అవసిహాడు చక్కెరలో మందుకలిపావని తెలుసుకోకుండా, వుండాలి, కొద్ది అశ్రద్ధగా కలపటంవల్ల ఒక్కసారి తెలుసుకొంటేగాదా, వాడు మందు ఎట్లాగుతాగడు. చక్కెరఅంటే గూడా నిరసించడం ఆరంభిస్తాడు, ఇట్లాంటి మేళవంవల్ల కళకి అపకారం జరుగుతోంది. దీనినే కళని వ్యభిచరింపజేయటం అంటారు. కాబట్టి కొత్తగా రావాళ్లు కథావస్తువుకి ఎక్కువ ప్రాముఖ్యత యివ్వక కథలనే మంచివాటిని అల్లుకోవాలి.

ఈమధ్య పత్రికలలో యెటుచూసినా "సాహిత్య" తరువాత మంచికథలు రావటంలేదని ఒహాకేకగోల. కొంతవరకు ఇది నిజమే. దానికి రెండు కారణాలు, ఇప్పుడు పత్రికాధిపతులు తిరగకొడ్తోన్న చిన్నకథల్లో కథనే వుండటంలేదు. కనుక తిరగకొట్టటానికి అదేముఖ్యకారణం. చిన్నకథ రాయటానికి అదేముఖ్యకారణం. చిన్నకథ రాయటానికి కథవొకటివుండాలి. అట్లాకాకపోతే అది కల్పితముకాదు, వ్యాసమూకాదు. యేమీకాదు! అట్లాంటివాన్ని పత్రికాధిపతులు తిరగకొడ్తారంటే కొన్ని కాంతం వహించాలి. యేమాత్రం కథవున్నా అచిన్నకథని ప్రకటిస్తూనేవున్నాయి సోమను పత్రికలుకాని వ్యాసములుకాని, పద్యములుకాని, హాస్యముక్కలుకాని చిన్నకథలని ప్రకటించవలసినం భావ్యంకాదు.

రెండోకారణం ఇప్పటికథలు భాగాలేవను. కి యేమిటిఅంటే యిప్పటికథల్లో కథావస్తు యెప్పుడూ వొక్కటిగానే వుంటుంది. అంటే యెప్పుడూ వొహవితంతువుకు పట్టిన అవసరం వున్నవిలేనిని కష్టాలనికల్పించి వెతరపుగ వకాలతీచేయడమో, లేక పెళ్లి ఒహ ప్రౌఢయువతిని యువకుడినిపట్టుకొని వీళ్లకు ప్రేమకల్పించి వాళ్ళకి తల్లిదండ్రుల తిరస్కరించి యెక్కడికో లేవతీసుకొని పెళ్లిచేయించే సాహసోపేత్యమో చేస్తోంటా కథలు యెంతమంచిదయినా ఎప్పుడూ ఒహటయితే విసుగేస్తుంది. కొత్తకోరటం మానిజం కాబట్టికదా వస్తువుని కొత్తమారు వుండాలి. అట్లాంటి చిన్నకథల్లోనుంచి స్త్రీపురుషులు ప్రేమగాథల్ని తీసివేయమనటంలేదు. దానిని వీలున్నట్లు ఎప్పటికప్పుడు కొత్తరూపంలో పెట్టాలి. అపరాధ పరిశోధక కథలేగాక సాహసకృత్యాలకథలుకూడా మనవాఙ్మయములో లేవు.

కథకులకి బహుఆదర్శమెప్పుడూ యెదురుగావుండాలి. అది ప్రజాభిరుచి. దీన్ని యెప్పుడూ మరవకూడదు.

కథ తరువాత పాత్రపోషణం గమనించదగినఅంశం. చిన్నకథలో సాధ్యమైనంతవరకూ తక్కువపాత్రలని సృష్టించాలి. యెందుకంటే వాళ్లపరిచయం చివరవరకూ కొనసాగుకోలేక పాఠకుడు కోపాడుకోలేక పాతకుడుకంగారుపడతాడు. కథచదివే అప్పుడు ఏపాత్రమైన ఆయాసంకలిగించా అకథ అంతా వ్యర్థమవుతూంది, ఒహచిన్నకథలో మూడుపాత్రలుండటం సాధారణం. అట్లానికథాభాగానికి లోటు కలిగించగూడదు. మన జీవితంలో చూపండి ఒహవ్యక్తిచరితంలోహారు చెప్పినమాటలు విని దంకరాన్ని మనమే అవ్యక్తినిచూచి అతనినడవడిచూసి అతని స్వభావం నిర్ణయించుకోవటం సహజంగా ఉత్తమంగా భావిస్తాం. కాబట్టి సూచనపద్ధతే కథకులు అవలంభించాలి. అయితే పాత్రలయొక్క శరీరాకృతిని చెప్పేటప్పుడు సూచనపద్ధతిని ఉపయోగించడం అంతగా తృప్తికరంగా వుండదు. అందుచేత వర్ణించవొచ్చును. కాని అవర్ణనకూడా సహజంగావుండాలి. ఒహస్త్రీ స్వరూపాన్ని వర్ణిస్తూ లాంటి చెంద్రుడికలు, చేవల్లాంటి కన్నులాంటి పెదవులు, పిడికెడు నడుములాంటివి తరబాలు, అరటి తొడలు అని వర్ణించటం పాతపద్ధతి. చదివేవాడికి ఇది వర్ణనఅని తెలుస్తుంది. కథకుడు వర్ణించేది కథలోనిస్త్రీ యెట్లావుందో వర్ణిస్తాడు కాని స్త్రీ అంటే యెట్లావుండాలని కోరుకుంటాడో ఆమెను కాదు కదా! వర్ణన ఉపమలతోవుంటే పాఠకుడు ఆస్త్రీని చూస్తూవుండాలి కథ చదువుతున్నానే విషయమే మరచి. అంతే అంత సహజంగా ఉండాలి. "ఆమెకొంతపొట్టిది, కొంచెంలావుని. యెనమబన్ను కొంచెంచిన్న, మాట్లాడినప్పుడుమూతికొంచెం కుడివైపు వంగుతూంది."

పాత్రలని సంభాషణలోకి దింపినప్పుడుగూడా కథకుడు ప్రతిపాత్రలో లీనమై అదుసగుతుక్కి ఇది సహజమా కాదాఅని ప్రశ్నించుకోవాలి. యెంతో జాగ్రత్త తీసుకుంటే తప్ప సంభాషణలో అసహజతలు వచ్చాయి. పాత్రలుమాట్లాడేభాషకూడా పాఠకుడికి అర్థమయ్యేట్టువుండి సాధ్యమైనంతవరకూ ఆపాత్రకు వాచిత్యంకలిగేటట్టు ఉండాలి. ఈసంభాషణలు దీర్ఘంగా ఉండకూడదు, కొందరు కేవలం సంభాషణలతోనే పరుగెత్తు ఇవనయిపోయేటట్లకథ రాస్తాడు. ఇట్లాంటిది విసుగ్గావుంటుంది. కొత్తదనపిన తరువాత యెవరంటూన్నదికూడా తెలియదు.

కథలకు భాష ముఖ్యమైనఅంగం. అది వ్యావహారికంగా సాఫీగా వుండాలి. యేమాటైనా వాడెప్పుడు అది వీసేషించటమట్టుకు వాకకు బాగాతెలుస్తుందా లేదాఅని ప్రశ్నించుకోవాలి దానికన్న యెక్కువగా వాడుకలో వున్నశబ్దం ఆవేఅర్థంయిచ్చేదియేమైనాకలిగితే ఇదివుంటే దాన్ని వాడాలి

నేటికథకుల నేర్పుల తనుకళా నైపుణ్యంలో ఆంధ్రవాఙ్మయాన్ని మేలి రత్నాల అభరణాల

(౧౧ వ పేజీ చూడుడు)

సికింద్రాబాదులో భరింపలేని నీటిపన్ను — ప్రజల యవస్థ

సికింద్రాబాదులో యెన్నిదో సంవత్సరముల నుండి ప్రత్యేకము కొలతప్రకారము నీటిపై పన్ను విధించియుండలేదు. ప్రతియింటికిని మూడు పన్నులుగలవు. యింటిపన్ను [House Tox] మొదటిది, ఇదియే సాధారణముగా హెచ్చుగా నుండును. తక్కిన రెండుయేవనగా చెత్తపన్ను [Consenrony Tox] నీటిపన్ను [Water Tox] ముఖ్యముగా యిప్పుడు చర్చింపదగినవిషయము, నీటిపన్ను. పూర్వము నీటికొలతపద్ధతిని యేర్పరచనపుడు, నీటివసతి [Water Cnineehir] గలిగియున్న యిండ్లకు, పబ్లిక్ నీటిపన్ను క్రింద కొంతభాగము పన్ను విధించుచుండుటయేగాక, ప్రత్యేకమై నీటివసతి కలిగియున్నందులకు, యింటిఅద్దె [కిరాయి] ననుసరించి వేరొకనీటిపన్ను గూడా విధించుచుండిరి. ఇప్పుడు క్రొత్తపద్ధతి ఆచరణలోనికి వచ్చినదిమొదలు, యిండ్లలో సొంతనీటివసతి [Private water Corncction] లేనిచో వాటికి, పూర్వమువలెనే పబ్లిక్ నీటిపన్ను మాత్రము కొంచెము హెచ్చించి,వసూలు చేయుచున్నారు. నీటివసతి (ప్రత్యేకముగా) కలిగియున్న యిండ్లకు, వాడిన నీటికికొలతప్రకారము ప్రతిమాసము వసూలు చేయుచుండుటయేగాక, జనరల్ నీటిపన్ను గూడా వసూలు చేయుచున్నారు. న్యాయముగా చూచినచో.సర్కారు నీటి కొళాయిలలోనుండి నీరు తీసికొనవప్పుడు, ప్రత్యేక నీటివసతిగల యిండ్లకు, జనరల్ నీటిపన్ను వేయకూడదు. అనగా సర్కారు కొళాయిలనుండి, నీరు వాడనివారు గూడా, జనరల్ నీటిపన్ను [Genral Water Tex] చెల్లించడము తటస్థించుచున్నది.

ఇప్పుడు ప్రజలబాధించుచున్న దేమనగా సర్కారువారు నీటిపన్ను వసూలు చేయుచున్నందుకు ఎవ్విధమైన ఆక్షేపణలేదు. నీటిపన్ను,యింటిబాడిగనుబట్టి, యితరపన్నులతో సహా మొదటినుండి వసూలు చేయబడుచున్నది రమారమి ఒక సంవత్సరముక్రితము నీటిపన్నును హెచ్చించదలచి, కన్టోన్మెంట్ అధికారులు,తమ యిష్టానుసారముగా నూటికికొంతభాగము హెచ్చించిరి. ఆపద్ధతి ఒక సంవత్సరముపైగా అమల్లోయుండినది. ఇప్పుడు నూతనముగా తేది ౧ యేప్రెల్ ౧౯౩౬ సంవత్సరమునుండి మరల రెండవపర్యాయము, నీటికొలత పద్ధతిని ఆచరణలో బెట్టియున్నారు. మొదట ఈపద్ధతిని ప్రవేశపెట్టినపుడు ౧౦౦౦ గ్యాలన్లకు అర్థరూపాయిచొప్పున ధరగట్టుచుండిరి. మఱియు ప్రతియింటికి, యింటిబాడిగనుబట్టి ప్రతినెలకు కొన్నివేల గ్యాలన్లు ఉచితముగా నొసంగుచుండిరి. దానినిమించినచో, పైచెప్పబడిన ధరను, తక్కువనీటికిని ౨౫౦౦ గ్యాలనీలు కనీసము [Ainimun Consum tion] నీళ్లను నియమించిరి. అంతకుతక్కువగా వాడినను నెలకొక్కింటికి రు. ౧-౪-౦ నీటిపన్ను క్రింద చెల్లించవలెను. అంతకుమించినచో వెయ్యి గ్యాలన్లకు పది అణాలచొప్పున ఖరీదు యివ్వవలెను. అనగా యిప్పుడు వెయ్యిగాలన్ల నీళ్లధరలో నూ రెండుఅణాలు హెచ్చించిరి. మఱియు దీనికి తోడు, యింటి యజమానుడైననేమి, కిరాయిదారుడైననేమి స్వతా ఆఫీసునకు తామో, తమనౌకరుతోనో, ఈనీటిపన్ను బిల్లుయిచ్చిన తర్వాత పది దినములలో చెల్లింపజేయవలెను. యిరువదియైదు మొదలు యాభైరూపాయల బాడిగగల యిండ్లకు ౩౫౦౦ గ్యాలన్ల నీళ్లనిర్ణయించిరి. దానికై నెలనొక్కింటికి రు. ౨-౩-౦ చెల్లించవలెను అంతకుమించినచో, పది అణాలచొప్పున ధరకట్టవలెను.

సికింద్రాబాదు దినదినాభివృద్ధి గాంచుచున్నది. నగరములో క్రొత్తరోడ్లు తయారైనవి.నలుదిక్కుల పట్టణము వ్యాప్తిజెందినది. ఈ దేశస్థుల సంఖ్య దినదినాభివృద్ధిజెందుచున్నది. ఈ హేతువులచే యిప్పటికి, ప్రజలకు సరియైన గృహవసతులు లేవు. ఇండ్లఅద్దెలు గూడా,యిండ్లపన్నులు కన్టోన్మెంటువారు హెచ్చించినకారణము గాన, రెండురెట్లధికముగా హెచ్చినవి.కిరాయిదార్లకు [Tenans] చాలానష్టము వాటిల్లినదని చెప్పవచ్చును ఇంటిఅద్దెలే యివ్వడము కష్టముగానుండగా, ప్రతినెలకు నీటిపన్ను ప్రతికిరాయిదారుడు. తాను నీరు యెక్కువవాడినను, తక్కువవాడినను, నిర్ణయించిననీటిపన్నును చెల్లింపవలెను. ధనికులు యెక్కువ ఆదాయముగలవారు, నీటిపన్ను చెల్లించుటకు యిష్టపడక పోయినను యిచ్చుశక్తిగలవారై యున్నారు. వారికి ఈపన్ను ఒకబాధగానేర్పడదు అయితే, అగర్భశ్రీమంతులు ప్రపంచమందెచ్చటైనను అరుదు వారిని జనసామాన్యములో లెక్కింపరాదు—

జనసామాన్యము సాధారణముగా పేదలు యేరోజుకు ఆరోజు జీవనోపాయము చేయువారు అటువంటివారికి ఈపన్ను యెంతభారముగానుండునో, చదువరులే యూహింపవచ్చును ఈకాలములో విద్యగడసినవారలు సహితము జీవనోపాధికై యెంతప్రయాసపడుచున్నది, నిరుద్యోగులుగా సంవత్సరముల పొడువునున్నవారెంతమందియున్నదియు, ఎల్లరకు తెలిసినవిషయమే. ఇటువంటిపరిస్థితులలో, ఈపన్ను స్వల్పముగా అగుపడినను, సామాన్యజనులకు ఒక భరింపలేని భారమనిచెప్పుటలో, యెంతమాత్రము అతిశయోక్తిలేదు—

కన్టోన్మెంట్ బోర్డువారు అంగీకరించిన తర్వాతనే ఈపద్ధతి అమలులోనికివచ్చినది. మనము యెన్నుకొన్న కన్టోన్మెంట్ బోర్డు మెంబర్లు, ప్రజాభిప్రాయమును వెల్లడిజేయుటకు అశక్తులు వారిమాట తుదకు సాగకపోవచ్చును దానితో మనకు యెటువంటి జోక్యములేదు. ఓట్లకై ప్రస్తుతము కన్టోన్మెంట్ బోర్డులో మెంబర్లుగానున్నవారు, పోటుపడినపుడు తాము తమకు క్షేమించనలేక ప్రజాభిప్రాయమును సర్కారువారికి యెఱుకజేయుదురనియు, ప్రజల శ్రేయస్సుకొరకు పాటుపడుదురనియు చెప్పియుండలేదా? ఓటర్లుసహితము వారి మాటలయందు పరిపూర్ణమైన నమ్మకముంచి. తాము చేయగలిగినట్టి సహాయము చేయలేదా? ఎంతవఱకు అభ్యర్థులు తమమాటలను నెరవేర్చగలిగిరి? ఈపత్రికాముఖమున, తాము సలిపిన ప్రయత్నములను ప్రజలు వినగోరెదరు. ఇప్పటికైనను, మనయందుదయదలచి మన కన్టోన్మెంట్ బోర్డు సభ్యులు కొంతశ్రమపడిన, ప్రజలు ఈనీటికొలతవలన కల్గిన భారమునుండి విముక్తి కాగలరు- వారు ప్రయాసపడవలసిన విషయమేమనగా. పూర్వము మోస్తరుగా, నీటికొలతపద్ధతిలేక, ప్రతియింటికి. పబ్లిక్ నీటిపన్ను ప్రత్యేక నీటివసతిగల్గిన యిండ్లకు, ఈరెండవనీటిపన్నుగూడా, అగత్యమైనచో, మునుపటికంటె హెచ్చించి, వసూలుచేయించుటకు ప్రయత్నించవలెను. లేనిచో. యింటిఅద్దె యాభైరూపాయలు పైగాయున్నవాటికి మాత్రము నీటికొలతపద్ధతిని నిర్ణయించవలెను. మన పట్టణమునకున్న పద్ధతి, పెద్దపట్టణమగు మద్రాసులో గూడా లేనట్లు తెలియుచున్నది. అచ్చట యాభైరూపాయల అద్దెయున్నవాటికే, నీటికొలత యేర్పరచియున్నారు ఆంతపెద్దపట్టణములో పైరీతిన నీటిపన్ను వసూలుకొనడునపుడు అంతకుచిన్నదైన మనపట్టణములో, ఆదేపద్ధతియుండిన, ప్రజలకు అదియొకభారముగాతోచను. ఈవిషయమై ఇప్పటికి "గోలకొండపత్రిక"లో యిద్దఱు విలేఖరులువ్రాసియుండిరి. అయినను. వాటివల్ల నేటివఱకు యేమియులాభములేని కారణమున, ఈవిషయమై వ్రాయవలసినవసరమైనది.

సికింద్రాబాదు, ౨౭ ఆగస్టు ౧౯౩౬ — ఎం. నర్సారావు, బి.ఏ.,ఎల్.ఎల్.బి., అడ్వొకేట్.

———

కృష్ణదేవరాయల ఆం. భాషానిలయము

కవి సమ్మేళనము

గతసంవత్సరము రెండుదినాలు కృ.దే.భా. నిలయము వార్షికోత్సవసందర్భములో తెలంగాణాకవిసమ్మేళనము జరిగియుండెను. ఆరెండుదినాలు జనులు హాలంతా నిండియుండి తమ యుత్సాహమును ప్రకటించియుండిరి. ఈ సంవత్సరముకూడ ఇంతలో వార్షికపుఎన్నికలు సమీపించుచుండుటచేత గ్రంథాలయమువారు ౧౫-౨౦ దినాలుముందే కవి సమ్మేళనమును గురించిన ప్రకటన చేయుచు దానికిఅవసరమగు నిబంధనములు వగైరాలు చేయించిన బాగుండునని సూచించుచున్నాను.

ఒక సభ్యుడు

దీని భావమేమి?

హైదరాబాదాంధ్రులు చాలవిచిత్రప్రకృతి ప్రకటించుచుందురు. హైదరాబాదుతో సెన్నడు సంబంధముంచుకొనని మోచర్ల రామచంద్రరావుగారికి కన్నీరుకాల్వలుగా నేడ్చిరి-సికింద్రాబాదులో ౧౦ ఏండ్లు పైగానుండి పలుమారు హైదరాబాదు సికింద్రాబాదులలో ఉపన్యాసములిచ్చి సంఘసంస్కారులకు అపారముగా తోడుపడిన కొవ్వకంత గణపతిశాస్త్రిగారికిజ్ఞ కక్కకన్నీటిచుక్కైనా మిగులలేదు కట్టా! కలికాలమహిమ? సంఘాలన్ని ఏసంగములో కలిసినవో యేమో!

రా. భా.

దత్తమీమాంస

ఒకకుటుంబమున నిద్దరు సోదరులు గలరు. రెండవవాడు బ్రహ్మచారి. జ్యేష్ఠునికిరువురుబాలురుగలరు. ఇంతలో జ్యేష్ఠుడు తన ప్రథమపుత్రునికి ఉపనయనము చేసి మృతిపొందెను. కుటుంబము సమిష్టివి. అందుచే ఈ బ్రహ్మచారి సమిష్టి కుటుంబమును గడుపుచు అన్నకొమారులలో జ్యేష్ఠునికి వివాహము, రెండవకుమారునికి మనోదత్తత మూలకముగ ఉపనయనము జ్యేష్ఠునిచే చేయించెను- ఇటిస్థితిలో రెండవకుమారుడు మాతామహత్యాగము లేనందుచే జనకుడగు తండ్రికి అబ్దికముపెట్టవలెనా. లేదా పండితులు తెలుపగలరు-

—విలేఖరి

అతిసుందరమైన వస్త్రములు

సమేము క్రొత్తగా తెప్పించిన

1 యింగ్లీషు. బెల్జియం, జపాను ట్వీడ్లు అందరికి యిష్టమైన అన్ని రకములు.

2 నాణ్యమైన సిల్కుషర్టింగులు

3 అద్దకము క్రేప్ జార్జెట్

4 క్రొత్తరకములు బనారసుచీరెలు.

యితరత్ర కొనుటకు ముందుగావచ్చి మాయొద్ద నిలవవున్నమాలుచూచుకొన్న...

జి. పుల్లయ్య ఏ. పెంటయ్య

రఘునాథపుర పత్తరుగట్టి

... సమేమో, —

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

గ్రామసమాచారములు

తిమ్మాపురం జాగీర్దారు రైతుల కష్టములు

మాల్గుజారీతీర్పు ఇప్పుడైనను అమలుపరచెదరా?

జాగీర్లు సర్కారువారి వశములోనేడున్న దిగదా!

(ఒక రైతు)

సిరిసిల్ల తాలూకాకు చెందిన తిమ్మాపురమును కామారెడ్డి తాలూకాకు చెందిన అన్నారం, యెల్లంపేట, సోమారంపేటయను గ్రామములు కలిసి మొత్తము నాలుగుగ్రామములును ఒక్కజాగీర్దారుకు చెందినవే. ఈనాలుగు గ్రామములును ఒకదానికొకటి సమీపముననే యుండును. ఈ గ్రామములలో బందోబస్తు కాకపోవుటచే భూసంబంధమైన ఇబ్బందులు అనేకములుకలుగుచుండ, రైతులు సహించజాలక ౧౩౨౯ ఫ. లో సర్కారువారికి మొరపెట్టుకొనగా బందోబస్తు చేయుట కాజ్ఞ గావించిరి. ౧౩౩౦ ఫ.లో మొదటిసారి పైనాలుగుగ్రామములలో బందోబస్తు పైమాయిషుఅయినది. కాని సువ్వాయి యగుట కాలస్యమగుటజూచి ఈగ్రామముల రైతులు ఈగ్రామములలో భూటిశిస్తులు అనుచితముగాను అక్రమపద్ధతులపైనను ఉన్నవనియు, ఇంకను ఇతరములైన ఇక్కట్టులనేకములుగలవనియు శిస్తులుతక్కువ విధించుచు తొందరగా సువ్వాయిచేయించవలసినదనియు, కష్టములను దూరముచేయించవలయుననియు ము.ఘు.వ. మన ప్రభువుగారికి ౧౩౪౨ ఫ.లో మొరపెట్టుకొనగా శ్రీవారు దయార్ద్రహృదయులై విచారణకొరకు కాజ్ఞాపించిరి. డివిజన్ ఆఫ్సర్ గారియెదుట విచారణజరుగుచుండగా జాగీర్దారును రైతులనుకలిసి జాగీర్దారుగారు ౧౩౪౬ ఫ.లో సువ్వాయి చేయించవలయుననియు, సువ్వాయి యగువంతవరకు ఆదివరకున్నశిస్తులో నాలుగవవంతు బరాయించయుంచబడుననియు బందోబస్తు సువ్వాయిలోనగు హెచ్చుకలలేక తగ్గుకల ననుసరించి ముజరా చూచుకొనవలయుననియు సులహానామా వ్రాసుకొంటిమి. సులహానామ ననుసరించి ౧౩౪౬ ఫ.లో సువ్వాయిఅయి ౧౩౪౭ ఫ.నుండి అమలుజరుగవలసియుండెను. కాని జాగీర్దారుగారు వాగ్దానభంగమొనర్చి ౧౩౪౬ ఫ.లో సువ్వాయి గావింపక నాలుగవవంతు బరాయించా కూడయివ్వక యథాపూర్వము శిస్తులనువసూలు చేయసాగిరి. దీనిపైన రైతులము మాల్గుజారీ మోతెమదుగారి యెదుట మొరపెట్టుకొంటిమి. వారు సులహానామ ననుసరించి తొందరగా సువ్వాయి చేయించవలయుననియు, అంతవరకు నాలుగవవంతు శిస్తుబరాయించా యుంచవలయుననియు, ఆపైన సువ్వాయిప్రకారము ముజరాచూచుకొనవలయుననియు తీర్పుచేసిరి. అప్పటినుండి రైతులము నాలుగవవంతు పట్టుకొనిశిస్తులు చెల్లించుచుంటిమి. చూడగాచూడగా ఆఖరుకు ౧౩౪౫ ఫ.లో సువ్వాయి అయినది. కాని ఏమిలాభము? సెత్వారీ, వసూలుబాకీ, నక్కాదొరకలేదు. రైతులకుకేవలము పర్చాలుమాత్రము దొరికినవి. ఫలితమేమి? రైతులకు రికీవపర్చాలు ప్రకారము అమలుజరుగలేదు. ఈబందోబస్తులోకీ, మానుసారము ఖాల్సాలోనున్న ప్రకారము భూములపైని కరీపుశిస్తులు విధింపబడినవి. దీనిననుసరించి పూర్వపు పద్ధతి ప్రకారము వసూలులగు మొత్తములో ఒక్క ఎల్లంపేట గ్రామములోతప్ప తక్కినమూడుగ్రామములలో గొప్పలోటు ఏర్పడినది. ఇట్లనుటలో భూములకుశిస్తు తక్కువఅయినదనికాదు. పూర్వపు వసూలుపద్ధతి మారవలసివచ్చుటచే నీలోటేర్పడినది. ఇదియొక విచిత్రపద్ధతి. ఇంతవరకెవరును కనివినియెరుగనట్టి దానిక్రిందనుదహరించుచున్నాను:—

తిమ్మాపురము గ్రామములో వసూలుపద్ధతి. భూములలో రైతులుపండించు ధాన్యమునొక్కరకమునుబట్టి శిస్తునిర్ణయింపబడినది. ఇది ఇట్లున్నది:- మొక్కజొన్న చేనుకు ౩౹ రూ. జొన్న చేనుకు ౨౹రు. నువ్వు చేనుకు ౨౹రు, ఆముదము చేనుకు ౧రు, వరిపొలముకు నాలుగుపల్లాలవడ్లు, ఈరేట్లు బిగఒక్కంటికని గ్రహించుచున్నది. బిగయనగా ముప్పదిగుంటల భూమి. పైవిధముగా ఒకసంవత్సరములో ఒకభూమిలో నెన్నిసార్లు విత్తనముపెట్టి పండించుకొనిన నన్నిసారులు శిస్తువసూలు చేయుటగలదు. ఉదాహరణముకొరకు ఒకభూమిలో వర్షకాలములో మొక్కజొన్న వేసి, తర్వాతదానియందుగుననే మిరపతోట వేసుకొనిన వేర్వేరు రేట్లురెండును వసూలు చేయబడును.

తక్కిన మూడుగ్రామములలో భూములలో వేయబడు పైరరకమునుబట్టికాక బిగ ౧కి రూ ౨ మొదలుకొని రూ ౩ వరకు శిస్తునిర్ణయించి ఒక్కభూమిలో సాలున నెన్ని పంటలుపండిన నన్నిసార్లు శిస్తులు వసూలుచేయుట కలదు.

ఇక బందోబస్తు ప్రకారమన్నచో నిర్ణీతశిస్తును ఖుష్కీభూమిలో నెన్నిపంటలు పంటలుపండించుకొనినను సంవత్సరములో నొకసారికన్న నెక్కువసారులు వసూలుచేయుటకు వీలులేదాయెను. అందుచే బందోబస్తుప్రకారము పూర్వపుపద్ధతి వసూలుకన్న గొప్పలోటు ఏర్పడినది. ఇది తిమ్మాపురము, అన్నారం, సోమారపుపేటలలోనే ఎల్లంపేటలోమాత్రము ముందుశిస్తులపరిమితి రు౧౪నలకుమాత్రమేయుండి ఒకభూమిలో సంవత్సరములో నొకసారియే పంటపండించుకొనువారుకాకపోవుటను బందోబస్తులో శిస్తులపరిమితి రు. ౨ వరకేర్పడుటచే ఆదాయ మెక్కువ హెచ్చినది:

నక్షాసెత్వారీ రాలేదను మిషచే బందోబస్తుప్రకారము అమలుజరుపకపోగా రైతులమందరము ౧౩౪౪ ఫ:లో మాల్గుజారీ మోతెమదుగారియెదుట మొరపెట్టుకొంటిమి నక్షాసెత్వారీమున్నగునవి పంపించి ౧౩౪౫ ఫ:నుండి అమలుజరిపించెదమని మాకుపైమాయిషు యిచ్చిరి ౧౩౪౪ ఫ ఆఖరుల సెత్వారీలు, వసూలుబాకీలుపంపించిరి కాని నక్షాలుపంపలేదు ఒక్కయెల్లంపేటకుమాత్రము నక్షావచ్చెను నక్షాలు రాలేదనుసాకుతో బందోబస్తుప్రకారము అమలుజరుపక పూర్వపుపద్ధతినే అమలుజరుపుచు యథాపూర్వము అక్రమశిస్తునే వసూలుచేయుచున్నారు ఎల్లంపేటలోమాత్రము బందోబస్తుప్రకారము అమలుజరుపబడుచున్నది లోటుఏర్పడిన గ్రామములకు నక్షాలరాక లాభముఏర్పడిన గ్రామమునకునక్షావచ్చి అమలువిషయమున జాగీరువారికి సాలునుకల్పించుటలో రహస్యమేమిటో బోధపడకున్నది రైతులమిప్పటికే అధికమైన, అక్రమమైన శిస్తులను చెల్లించి చాల నష్టముపొందితిమి అధికముస్థితి దీనికితోడుకాగా బొత్తిగా క్రుంగిపోయితిమి ఇప్పుడేమాత్రమును భరించుస్థితిలోలేము. కావున మాపైనకనికరమూని దయామయులైన ము.ఘు.వ. ప్రభుత్వమువారు ఈగ్రామములకు నక్షాలుపంపించు నేర్పాటుగావించి, బందోబస్తుప్రకారము అమలుజరుపుట కాజ్ఞగావించగలరని ప్రార్థన. ఈగ్రామముల జాగీర్దారులు ఇప్పుడుతగవులాడుచుండుటచే నీగ్రామములు జప్తులోనుండియిప్పుడు సర్కారువారి ఏలుబడిలోనేయున్నవి కావున అమలువిషయమైన ఈలోపమును సవరించి సులహానామ అయినప్పటినుండి (౧౩౩౫ ఫ. నుండి) నేటివరకు బందోబస్తుప్రకారముకంటె ఎంతయెక్కువ మొత్తములు శిస్తుగా చెల్లించుచున్నామో అంతయెక్కువ మొత్తములనుమాకు (మాల్గుజారీ తీర్పుప్రకారము) ముజరాయిప్పించు నేర్పాట్లు గావించవలెనని సర్కారువారికి ప్రార్థన.

బహద్దర్ యార్ జంగుగారి ప్రచారము

[ఒక విలేఖరి]

కారేపల్లి: ౧౪-౧౧-౧౩౪౫

ఈమధ్య నేను వరంగల్లుకు కార్యాంతరముల మీద వెళ్లినప్పుడు హైదరాబాదువారగునవ్వాబు బహద్దరుయారుజంగుగారికి బ్రిటిషు ఇండియానుండి తోడుగా ఉమరు అలీషాగారువచ్చి ఇస్లాముప్రచారమును తీవ్రముగ గొనసాగించుటజూచితిని. ఉమరుఅలీషాగారు హిందూవిజ్ఞానము కొంత తెలిసినవారట. డాక్టరు అంబేదకరుగారును వచ్చెదరని వదంతిగానుండెను. కాని వారురాలేదు. హరిజనోద్యమము స్థానికముగ అంత జయప్రదముగలేదు. ఇక్కడిహరిజన సేవక సంఘమువారి పాఠశాలకుసరియైన ఉపాధ్యాయుడులేక ఇబ్బందిగానున్నది. కార్యక్రమము సక్రమముగా జరుగుటలేదు.

మతకలహప్రదర్శనము

గుల్బర్గా పోలీసు మైదానములో

గుల్బర్గా; మెహరు ౧౪:—

జిల్లారక్షకశాఖ సహాయాధ్యక్షుడు [మదద్గారునాజం] ౨౫ షహరేవరునుండి మెహరు ౭వ తేదీవరకు గుల్బర్గాజిల్లాదౌరా పూర్తిగావించి ౭వ మెహరు స్వస్థానమునకు వెళ్లునప్పుడు ఇక్కడిజనులు వీడ్కోలుపు సభనొకటి గావించి విందుచేసిరి. స్థానికోద్యోగులును, గ్రామములోనిపెద్దలును పాల్గొనిరి.

అలంకరించబడిన పోలీసు మైదానములో పోలీసుప్రదర్శనము అనేకములుజరిగెను. అందు, మతకలహ సమయములలో పోలీసులు తమవిధి నెరవేర్పవలసినవిధము చాలమనోహరముగ ప్రదర్శించబడినవి. ప్రత్యేకరక్షకభటులును, స్థానికరక్షకభటులును క్రొత్తులాగుట, సైకిలుప్రయాణము మొదలగువాటిని ప్రదర్శించిరి. "తేలిరాజా", "మాహ్నాదీ"... ర్శనములు మెచ్చుకొనబడినెను. ఇంతటితో సభముగిసెను.... రావ తేది సహాయాధ్యక్షులవారు దుపెల్లి తిరిగినగరము కేంచేయునప్పుడుమీదుగనే వెళ్లిరి. రక్షకశాఖ అధ్యక్షదేశభాషపరీక్ష మెహరు ౯వ తేదినజరిగెను.

మందపాడులోనున్న నీటికోశమువద్ద నీటిశాఖ మొంతెమీంగారు విహారోద్యానములో చాలా ఆకర్షణీయములగు ఏర్పాట్లుగావించిరి. అక్కడికి విహారముగా చాలామంది ప్రజలు వెళ్లుచుందురు: కాని, మార్గమధ్యమునకల్లంగడి యుండుటచే అసహ్యకరముగా నున్నది. ప్రతికోజా ౩లక్షల ౭౫వేల గ్యాలనులనీరు సుల్బర్గా క్రింద వ్యయమగుచున్నది. ప్రస్తుతము భూసగు చెరువులోనీరు కొద్దిగా మాత్రమున్నవి. వర్షములేకపోయిన, నీరు నెలరోజులవరకుకూడా సరిపోవునటులలేదు. ప్రస్తుతము నీటికోశపు మొహతెమీంగారు గుల్బర్గాకెళ్లగలరనియు, మదద్గారుగారు పనిచూచుచుండగలరనియు తెలియుచున్నది

పారిశుద్ధ్య విషయములో ఇంకాశ్రద్ధతీసికొనవలసియున్నది. దోమలబాధ మిక్కిలిగాయున్నది. ఇక్కడిహోటళ్లలో ఆహారశుద్ధ్యము సెందు. నూనె మరియు పప్పు పరిశ్రమాలయములున్న వీధులలోచాలా అనారోగ్యముగానున్నది. పై పరిశ్రమాలయములలోను మరియు బీడి పరిశ్రమాలయములలోను ఆరోగ్యసంరక్షణ చేయవలసియున్నది.

బాకీదార్ల భూములు అన్యాక్రాంతముకాకూడ దనుశాసనపరీక్ష

అనారోగ్యపరిస్థితులు

[విశేషఃరి]

ఉందుకూరు ౧౬-౧౧-౧౩౪౫

ఈగ్రామము మధిరతాలూకాలో చేరినది. ౪౦౦ ఇండ్లును, ౨౦౦౦ మంది జనులును గల రు. ఈగ్రామముయొక్క భూమి మొత్తము ౭౪౦ఎకరములకుగానుదు ౧౨౫౩-౧-౨ ౦ లు శిస్తుచెల్లుబడి అగుచుండును. కాని పోరం బోకు భూములేవియులేవు.

గ్రామపారిశుద్ధ్యపుఏర్పాట్లు సర్కారువా రుచేయించగూడదు. స్త్రీపురుషులు మలవిస ర్జనచేయుటకు ఇంతవరకు వేర్వేరుస్థలము లుం డెడివి. తాశ్లబీకులను పట్టాజమీను పురుషు లును, రావులచెరువుఅనువది ఊరిచెరువుగాకియుం డి తెగవందున స్త్రీలకును ఇంతవరకును ఉప యోగపడుచుండెను. కానిఈచీటి యజమాని ఎప్పుడులే. నిది ఈసంవత్సరము కంపవేసి ఎవ రిని రానీయులేదు. తెగిపోయిన రావులచెర్వుకు తహశీలుదారు గారి ఉత్తరువుపై బాకలివాండ్రు గండిపోసికొని, అందు ఒటిలుతునుచున్నారు. ఈరెండుకారణాలవల్లను స్త్రీపురుషులకు ఇపు డు ఒకటేస్థలమై మానభంగములగుచు చాల ఇబ్బంది సంభవించినది. ఈవిషయమై జనులు సర్కారువారికి మొఱపెట్టుకొనిరకాని ఫలిత ము కలుగలేదు.

సర్వే క్రెయినింగు

ఎప్పుడును అమర్దాదునెలలో ప్రారంభము గు ఈసర్వే క్రెయినింగు ఈసారి మెహరుగవ తేదినుండి ప్రారంభమై ఇప్పటిక ౨౨ రోజు గా జరుగుచున్నది. శక్తిగలవారలు వధిరతా ప్రభావస్థలములోనే విడుదులుచేసి కొలతలు చెప్పుచున్నారు తక్కినవార రత్వరగా భోజనములుచేసిరొప్పచురో ఉదయము ౯ లేక ౧౦గంటలకువచ్చిభూ మిప్రదేశమునకు కొలకువెళ్లి, మరల క్రెయినిం గుఆఫీసుకు ౨ లేక ౩గం॥లకువచ్చి బోర్డుపై కొలతలువేసి, విస్తీర్ణము తేల్చి, కాపిపుస్తకముల పై అధికారుల సంతకమునుచేయించుకొనినా లుగుగంటలకు సెలవుపొంది ఇండ్లకు వచ్చుచు న్నారు. ఇందుచేసిరలకు హాజరీలు సరిగాపడు టలేదు. ఈసర్వేపరీక్షలో కడతేరకున్న వతను లు దక్కవని ఇన్స్పెక్టరుగా రనుచున్నారు.

గ్రామస్థుల ఆదాయపరిశీలన

ఇపుడు సహకారసంఘము అప్పుయిచ్చుప ద్ధతి వ్యాపించినది. రైతులు బాకీదారుల ఋణ ముక్రింద భూములు పోగొట్టుకొనకుండ భూశ లితముపై సంపాదముగుకుప్రవో ఎంతమిగులు నో తీర్మానించుటకై వేసికొనబడిన ప్రణాళిక ను అమలుపరచి పరీక్షించుటకై అయిదుగ్రా మాలు నిర్ణయించి. కొన్ని సంగతులను పటేలు పట్వారీల దఫ్తరములనుండి అడిగి కనుగొనుచు న్నారు. కొన్నిసంగతులకు కొన్నిదఫ్తరముల లో ఆధారములు దొరకుటలేదు.

బహద్దర్ యార్ జంగుగారి ప్రచారము

[ఒక విలేఖరి]

కొత్తపల్లి; ౧౮-౧౧-౧౩౪౫

ఈమధ్య నేను వరంగిల్లుకు కొన్ని కార్యాంతరముల మీద వెళ్లినప్పుడు హైద్రాబాదువారగు నవ్వా బు బహద్దరుయారుజంగుగారికి ప్రతిపక్షఇండి యానుండి తోడుగా ఉమరలీషా గారువచ్చి ఇ స్లాముప్రచారమునకు తీవ్రముగ గొనసాగించుట జూచితిని, ఉమరుఅలీషాకవిగారు హిందూవి జ్ఞానము కొంత తెలిసినవారట డాక్టరు అం బేద్కరుగారును వచ్చెదరని వదంతిగానుండె ను, కాని వారురాలేదు. హరిజనోద్యమము స్థానికముగ అంతజయప్రదముగలేదు. ఇక్క డి హరిజనసేవకసంఘమువారి పాఠశాలకు సరి యైన ఉపాధ్యాయుడులేక ఇబ్బందిగానున్నది. కార్యక్రమము సక్రమముగా జరుగుటలేదు.

ఇంటిపన్ను, దీపములపన్ను హెచ్చించుట

రైతుల మొఱలు

సదాసివపేట ౧౨: మెహరు

రెండుమూడురోజులనుండి వరుసగా వర్షిం చుచున్నను ధాన్యము పంటకుసరిపోవునంతటి నీరు చెరువులలోకిరాలేదు. ప్రతిరెండుసంవత్స రములకు ఈగ్రామమునకు ప్లేగువచ్చుట వాడు క; కాని, భగవంతునికృపచే ఈసంవత్సర శీ తోష్ణస్థితి బాగుగానేయున్నది. గడచినసంవ త్సరము ప్లేగు వచ్చిపోయినతర్వాత శరీరారో గ్యమునకై ప్రత్యేకముగా కొంతసిబ్బందిని ఈ గ్రామమున ఉంచియున్నారు. వారుతమ వి ద్యుక్తధర్మములను నిరాటంకముగా నెరవేర్చు చునేయున్నారు. డాక్టరుగారుకూడా చాలా శ్రద్ధతో తమకర్తవ్యమును వినియోగించుచు న్నారు. ఇటీవలనే ఈసిబ్బందిని ఈగ్రామము నుండి మార్చివేయునటుల తెలియుచున్నది. ప్లేగుఆరంభదినములలో తీసివేసిన యిన్నాళ్లి నుండి వారుచేసినకృషి నిష్ప్రయోజనమగును.

ఇక్కడినుండి ఇతర గ్రామములకు వెళ్ళు ధాన్యము మొదలగుసరకులు బండ్లద్వారా ఎ గుమతి దిగుమతులు జరుగుచుండెడివి. దీనినుం డి కూలివాండ్రకు జీవనోపాధికూడకలిగియుం డెను; కాని, రెండుమూడు మాసములనుండి హైద్రాబాదునగరమునుండి లారీమోటారు బం డ్లద్వారా సరకుల ఎగుమతిదిగుమతి జరుగుచుం డుటచే గ్రామగుహాదారిమార్గములు చెడిపోవు టయేకాక బండ్లకిరాయతో జీవించువారలకు జీవనోపాధిలేదు.

లోకకల్పండు మహాధ్యక్షులవారికృషిచే స ది పెట్రోమాక్సుదీపములు గ్రామములో అ క్కడక్కడ వెలిగించుఏర్పాట్లు గావించబడి నవి. కాని వలయుతెలుతురు లభించలేదు. లో క్షిపట్టిక్రింద పసూలుచేయుడబ్బులో యింకా పదిదీపముల ఏర్పాటు గావింపవచ్చును. ఈశై టుపద్ధతి ప్రారంభించి రెండుసంవత్సరములకా లముకాకపోయినను మెదకుజిల్లాలో లోషణ పట్టి మరియు ఘుగ్ పట్టిలని వియామకములేకుం డ పన్నులు వసూలుచేయుచున్నారు. ఈపన్ను ఇదివరకుచెల్లించుచున్న మొత్తమునకంటె రెం డుమూడురెట్లు అధికముగా చెల్లించవలసి వ చ్చుచున్నది. గ్రామరైతులు మండలాధికారియై గు నవాబు జహీరుయారుజంగు బహద్దరుగారి వద్ద తమఇబ్బందులతెలుపు నొక విజ్ఞప్తి నిచ్చి పెట్టు కొనిరి; కాని, ఫలితముశూన్యము. విధిలేక కొం దరు పన్నునుచెల్లించిరి. కొందరు యిండ్లకుతా ళమువేసి పలాయనముచిత్తగించిరి. హెచ్చించి నపన్నులో రెండురెట్లు హెచ్చించుసమస్య వి చారణలోనున్నది. ఈసమస్యలో రైతుల క్లిష్ట పరిస్థితులు బాగుగ నెరింగిన న్యాయాధిప్రాయ ములు మండలాధికారియగు శ్రీయుత ఈరాధి జాషాకగారు స్థానికసంఘములనుండి కొన్నిఅ భిప్రాయముల కోనినటుల తెలియుచున్నది. ఈ సమస్య ఎట్లుపరిష్కరించబడునో చూడవలసి యున్నది. [రయ్యతు]


దేవతకు నరబలి

ఇచ్చినవానికి ఉరిశిక్ష

(విలేఖరి)

సలేం ౨౩-౧౦-౩౬

హొసూరుతాలూకా చెన్నగర్ గ్రామమం దుండిన మునియప్పకౌరవాన్ అను పేరుగ లవానికి కోర్టులో ఉరిశిక్ష విధించబడినది. కేసు వివరములిట్లున్నవి! మునియప్పకు దేవగుడిచెంతలో భూమియందున్న పాతు [ఖజానా]ను తీసి అ నుభవించవలెనన్న కోరికగలిగెను. అందుకుగా ను అతడు మరియమ్మయను దేవతకు తనఅరునె లల శిశువును (మొగ)బలి యిచ్చెను. గత ౩౧-౧౨-౩౫ వాడు ముద్దాయిభార్య పోలీసు వారికి తనపెనిమిటి తనబిడ్డను చంపినట్లు ఫిర్యా దు చేయగా పోలీసువారు పరిశీలించుటకు పం పబడిరి. వారికి దేవాలయములో బిడ్డతలకాయ ఒకగిన్నెలోను, మొండెము (శరీరము) భూమి లోను పాతిపెట్టబడియుండుట కానబడెను. యీ దుష్కృత్యము జరిగిన మూడునెలలకు పారిపోయిన ముద్దాయి మునియప్ప పట్టుకొ నబడెను.





గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ అధిక భాద్రపద బ॥ ౨

గురువారము

ప్లేగునిబంధనలు

మన హైద్రాబాదు నగరములోనికి జిల్లాలలో ప్లేగున్నచోట్లనుండి జనులు వచ్చుటచే బేహర్‌లాల్ దర్వాజాలో ప్లేగుబీజములుగల ఎలుకలు కనపడినవని ప్లేగుశాఖాధికారిగారు తెలుపుచు, ప్రభుత్వమువారు ప్లేగువ్యాప్తిని అరికట్టుటకై చేసిన ఆరోగ్యనియమములను ప్రకటించినారు. తర్వాత ౨౧ మెహారు ౧౩౪౬ నాడు ప్రకటనశాఖవారు పంపినప్రకటన అందరూన్ లాల్ దర్వాజాసమీపమునందు బేలాచందులాల్ మాత్రమేగాక, అందరూన్ లాల్ దర్వాజాకూడ ప్లేగు క్రిమిదూషితమైనదని ప్లేగు అధికారులచే ప్రకటించబడినట్లు తెల్పుచున్నది. ఇప్పటికి ౧౫ రోజులముందే సికిందరాబాదు కంటోన్మెంటు అధికారులును ప్లేగున్నచోట్లనుండి కంటోన్మెంటుప్రదేశములో నివాసమున్నకై ఎవరును రాకూడదు—అనునిట్టి నియమావళిని ప్రకటించియున్నారు. ఈఅధికారప్రకటనలన్నియు హైదరాబాదు, సికింద్రాబాదునగరములు ప్లేగువ్యాప్తివలన భయపడవలసిన సమయమువచ్చినట్లు సూచించుచున్నవి.

మ.ఘ.వ. నిజాంప్రభుత్వముయొక్క వైద్యశాఖవారు చిరకాలమునుండి ప్లేగుఘోరములచే భయావహమైనట్టి హైదరాబాదునగరమును సుఖనివాసయోగ్యముగచేయుటకై ప్రత్యేక ప్లేగుశాఖనొకదానినేర్పరచి ప్లేగును రాకుండచేయుటకును వచ్చినతరువాతనైనను దానిని విజృంభించనీయకుండ ఎక్కడిదానినక్కడ అణచివేయుటకును అనేకవిధముల ప్రయత్నించుచున్నారు. ప్లేగుయొక్క ఉత్పత్తివిధము నివారణవిధమున్నగువాటిని సామాన్య జనులందరికిని తెలుపుటకై ప్రచారముచేయించుట, ప్లేగును నిరోధించు టీకాలువేయించుట, ప్లేగుక్రిములు తగిలిన ఎలుకలు దొరికినఇండ్లను ఆఇండ్ల చుట్టుప్రక్కలను శుద్ధిచేయించుట, ప్లేగు ఉండుకాలములో ఎక్కడెక్కడ ప్లేగుండునది ప్రతిరోజు ఎంతమందికి తగిలినది మున్నగు దైనిక విశేషములను వారవిశేషములను ఎప్పటికప్పుడు జనులకు తెలిపి వారలను ప్లేగునివారణయెడ శ్రద్ధవహించునట్లుచేయుట,

ఎలుకలన పట్టుకొని చంపివేయుట-ఇట్టి పనులచే మననగరమున ప్లేగుభయమును క్రమక్రమముగ తగ్గించుచున్నారు. ఈ ప్రకారము ప్లేగుశాఖవారు గైకొనిన చర్యలవలన కలిగిన ఫలితము లు ప్రశంసనీయములైయున్నవి. ౧౩౬౩—౬౪ ఫ.లో ౭౫౪ మందియు తర్వాత సంవత్సరములో ౩౭౫ మందియు ౧౩౬౬--౬౭ ఫ.లో ౫౪౯౦ మందియు, ప్లేగువల్ల మరణించియుండగా, ౧౩౪౪లో ౪౧౦ మందియు ౧౩౪౫లో ౧౯౩ మందియు మాత్రమే మరణించియుండిరి. ౧౩౪౭ ఫ. వైద్యశాఖనివేదికలో వైద్యశాఖాధికారిగారు ప్లేగుశాఖనుగురించి వ్రాయుచు ఈనగరములో మానవుని శక్తికిలొంగని ప్రకృతిపరిస్థితులు (శీతోష్ణాదులు) ప్లేగురోగవ్యాప్తికి అనుకూలములుగనే ఉండినను ప్లేగు పూర్వసంవత్సరములలోకంటె చాలతక్కువగనుండుటకుకారణము, మానవశక్తికి సాధ్యమైనంతలో ప్రత్యేక ప్లేగుశాఖవారు కృషిచేసియుండుటయేనని వ్రాసియున్నారు. ఇందుకు సందేహములేదు.

అధికారుల ఈ ప్రయత్నములకుతోడుగ ప్రజలును వీటిన్యాయమును గ్రహించి సహృతోషశ్రద్ధలతో ప్రత్యేకప్లేగుశాఖవారితో సంపూర్ణ సహకారముసలిపియుండినచో, క్రమక్రమముగా రోడ్లను విశాలముచేయుటకై నగరాభివృద్ధిశాఖవారు చేయుచున్న ప్రయత్నములతో నగరములో ప్లేగుభయముఇంకను ఎంతో తగ్గియుండ వలసినమాట. కాని ప్రజల సహకారము సంపూర్ణమని మాకేమాత్రము నమ్మకములేదు. ఏలనన నగరములో ప్లేగుఉన్నప్పుడు ఎవరింటనైనను ఎలుక మరణించినచో, అది ప్లేగుచేచచ్చినదో కాదో నిర్ధారణచేయించుటకై ప్లేగుశాఖవారి (పరీక్షాశాలకు) లాబొరేటరీకి పంపవలసినదను నిబంధనయున్నను, కొందరుగుట్టుగా ఆఎలుకను మరొకరి ఇంటిముందో, లేక నడివీథులలోనో పడవేసి నిశ్చింతులై యుండుటను మేము అనేకపర్యాయములు చూచియున్నాము. తుదకు ప్లేగుశాఖవారిచే దబ్బుదుగ్గాణి ఖర్చులేకుండ తమఇంటిని శుద్ధిచేయించుకొనుటకైనను వారలు ఇష్టపడరు. ఇట్టివారలు నగరములలోనుండదగినవారలుగారు, ఎక్కడనో ఒంటరిగా అడవులలో నుండదగినవారు. ప్లేగుఉన్న ప్రాంతములనుండి కొందరు ప్లేగుతోని జనసమ్మర్దప్రాంతములమధ్య ప్లేగుశాఖవారి అనుమతిపొందకయే మోసముగా రహస్యముగాపోయి చేరుచుండుటమేము చూచియున్నాము; ఒకసందర్భమున ఇట్టి ప్రజాద్రోహమును సహించజాలక మేముఅట్టి యొకరివిషయమై ప్లేగుశాఖవారికి తెలిపి వెంటనే అతనిని అక్కడినుండి లేవగొయించవలసి గూడవచ్చినది. ఎవరుగాని ప్లేగుకుగురికాకుండ ప్రభుత్వాధికారులు ఎంతోశ్రద్ధ తీసికొనుచున్నపుడు, ప్రజలలో కొందరు[illegible]లు ఇతరప్రజల ఆరోగ్యవిషయ[illegible] ప్లేగును త్వరగా వ్యాపింపజేయునట్టివైనను, శ్రద్ధలేకున్నారు. తమయింటిలో[illegible]

కొఱకైనను ప్లేగుశాఖవారు విధించిన నియమములప్రకారము నడచుకొనుటకు నిర్లక్ష్యము చేయుచున్నచో, ప్రజలనుండి వచ్చినపన్నులు ఖర్చుచేసి ప్రభుత్వమువారు చేయుచున్న పనులు ఇవ్వగలిగినంత సంపూర్ణసంతృప్తికరఫలితము నీయక కొంతభాగము వ్యర్థములగును.

జనసామాన్యములో ఈవిధముగ అన్నిటికంటె ముఖ్యమగు ఆరోగ్యవిషయమున నిర్లక్ష్యముండునపుడు ప్రజాహితసంస్థలైనను ఈవిషయమున శ్రద్ధబూనవలసియున్నది. ఎన్నెన్నివిషయములందో కృషిచేయు ప్రజాహితసంస్థలున్నవికాని, సకలధర్మ సాధనములకును ఆద్యమగు ఆరోగ్యమును కాపాడుటకు ప్రత్యేకశ్రద్ధవహించు ప్రజాహితసంస్థలు నగరమున కానరావు. అట్టి ప్రజాహితసంస్థఉండి చేయదగినపని ఎంతయోగలదు. ఉదాహరణార్థము దరిద్రులు—అసలు ఈరోగములు దరిద్రులనే ఎక్కువ బాధించునది—ప్లేగుసమయములలో తమయిండ్లయందు ఎలుకలు పడినచో నగరములో జననివాసములకు దూరముగ ఆరోగ్యశిబిరముల నేర్పరచుకొని ఉండవలయునన్న వారలకెంతో భారము. అందుచేవారు అనేకులు ఆరోగ్యమును లక్ష్యముచేయక ప్లేగుఎలుకలు చచ్చిన యిండ్లయందే నిలిచి అవస్థపడుచుందురు. అట్టిదరిద్రులకు ఎక్కువభారముకాకుండ, దూరముగ గుడిసెలలో నుండుటకు వసతులను, అక్కడినుండి తమజీవయాత్రను సాగించుకొనుటకై వలయుసౌకర్యములను ఏర్పాటుచేయుటకై ప్రజాహితసంస్థలు శ్రద్ధవహించవచ్చును. సంఘవ్యవస్థలోని దోషముచే దారిద్ర్యపీడితులైన జనులక్షేమమును కాపాడుట సకలవిధముల సంఘముయొక్క విధియైయున్నది.

హిట్లరును కాండో స్త్రీ కౌగలించుకొనుట

ఇప్పుడు జర్మనీలో ఒలింపిక్ ప్రదర్శనములు జరుగుచున్నవి. వాటిలో పాల్గొనుటకు మనదేశములో బొంబాయినుండి కొందరు వ్యాయామసాధకులు పోయియుండిరిగదా! ఈప్రదర్శనములలో ఈటని ప్రదర్శనములను చూచుటకై హిట్లరు పోయియుండెను. అతని చేతిపంతకము తీసుకొనుమిషతో, ఈతలో పాల్గొనుచున్న ఒక నార్వే స్త్రీ హిట్లరువద్దకుపోయి కౌగలించుకొని; అతడు ముఖమెంత త్రిప్పుకొన యత్నించినను, పోరాడి ముద్దుపెట్టుకొనెను. వేలకొలది మంది ప్రేక్షకులీలీలంత చూచి నవ్విరి.

గువారికి ప్రాణాపాయముకూర్చిన వారగుదురని యుస్నేహభావముగా సలహానిచ్చుచున్నాము.

తమఇంటిలోగాని, లేక ఇరుగుపొరుగువారి ఇంటిలోగాని ప్లేగుసంభవించినటుల తెలిసినవెంటనే హెల్తుక్యాంపులో చేరుటవిధి. ప్రస్తుతము ఉప్పుగూడెంలో నూతనముగా నొక క్యాంపు ఏర్పాటుఅయినది. అవసరము నను సరించి రెండవకొంపుకూడ నియమించగలము.

[illegible]

ప్లేగు ప్రారంభము

ప్రభుత్వమువారి నిబంధనలు

అందరూన్ లాల్‌దర్వాజకు సమీపమున బేలాచందులాల్ ప్లేగు సంక్రమించినదని ప్రభుత్వ ప్రకటనశాఖాధికారిగారు ప్రకటించినారు.

వారు ప్రభుత్వమువారుచేసిన ప్లేగుసంబంధములైన నిబంధనలనుగూడ ప్రకటనార్థము పంపినారు. ఆనిబంధనలను ప్రకటించుటకు పోటీసు గో మొదట జనులు జిల్లాలలో ప్లేగుతగిలిన పల్లెలనుండి వచ్చేటచే బైరూన్ లాల్ దర్వాజాలో ప్లేగుతగిలిన ఎలుకలు కనపడినవని చెప్పి సదరు నిబంధనలను మ. ఘ. వ. నిజాము ప్రభువుగారు జిలహెజ్ ౧౩౫౪ హిజ్రి నాటి సర్కారుద్వార నామోదించిరని చెప్పబడినది.

ఈనిబంధనలు గతసంవత్సరము ప్రకటింపబడినవాటివలెనే యున్నది.

౭ ఈదిగువ నుదహరించిన నిబంధనలకు వ్యతిరిక్తముగా చరించువారు రు ౧౦౦ జుర్మానా ఒకనెల జైలుశిక్ష లేక రెండుశిక్షలను అనుభవించుటకు బద్ధులు కావలసియుండును. పోలీసువారు జోక్యముకలిగించుకొను అభియోగములలో ఈఅభియోగముకూడా చేరియుండును.

(అ) ఏదైనఇంటిలో ప్లేగుకాలమున ఎలుక ఉడుత, కోతి లేక పిల్లి పడిపోవుటయు లేక చచ్చిపోవుటయు జరిగినవెంటనే ఈసమాచారము ఆహాల్కా సబ్ అసిస్టెంటుసర్జన్ లేక ప్లేగుశాఖ ఇన్స్పెక్టరు లేక సబుఇన్స్పెక్టరు లేక ఆహాల్కా పురపాలకశాఖ అమీనునకు ఎఱిగించవలెను.

[ఆ] మరణవార్త తెలిపిన ఇరువదినాల్గుగంటలవరకు ప్లేగుచే మృతిజెందినవారిని దహనము చేయుట లేక పూడ్చిపెట్టుటకూడదు.

[ఇ] అంతకుముందు ప్లేగు లేనటువంటివీధులలో ఎవరైన డాక్టరు, హకీం లేక వైద్యుడు చికిత్సచేయుటకుగాని లేక అభిప్రాయమొసంగుటకుగాని పిలిపింపబడినఎడల వెంటనే, అతడు ఈవార్తను స్పెషల్ ప్లేగుఆఫీసరు[illegible] వ్రాతమూలమున ఎఱిగించవలయును. [illegible] కుగాను అతనికి రు ౧ బహుమాన[illegible]బడును. ఎవరికి తాను చికిత్స చేయు[illegible] అతని పేరు పూర్తివిలాసముతో స్పె[illegible] ఆఫీసరుకు తెల్పుటవిధి.

(ఈ) ప్లేగుశాఖనుండి ఏర్పరచిన ఉద్యోగి చేయు తనకర్తవ్యమును ఆటంకపరచుటకు ఎవరికిని హక్కుఉండనేరదు.

(ఉ) ప్లేగుగల వీధినుండి ఇతరవీధికి స్పెషలు ప్లేగుఆఫీసరుగారి అనుమతిబడయకనే మారుటకు వీలులేదు. కాని, ఊరిబయటిప్రదేశములో హెల్తుక్యాంపు లేక తాత్కాలికముగ లేక స్థిరముగ తెరెగ్యహముపయుండదలచినవారికి ఆటంకములేదు. (ఈపై స్థలములు పురపాలక సంఘమువారి ఆవరణలో చేరినవిగా యుండవలెను, (దఫా ౨౭)

[ఊ] ప్లేగుగల యింటివారు హెల్తుక్యాంపులోదప్ప రెండవగృహములో మారుటకువీలుండదు. ఎవరును వాసముచేయనటువంటిగృహము[illegible] మా[illegible]టకుమా[illegible]ము అను ఇవ్వ[illegible]డు

[illegible]

ప్లేగు [illegible]

[illegible]

క్రొత్త రాజ్యాంగములో ఒక్కవనష్టము సంస్థానములకే

సర్వసంస్థాన ప్రజలసంఖ్య ౭౦౦లక్షలు. జర్మనీజనసంఖ్య ౬౬౦లక్షలు, బ్రిటిషుదీవులు ఉత్తరఐర్లెండులజనసంఖ్య ౪౪౫౦౦౦౦౦ ఇట లీజనసంఖ్య ౪౩౦లక్షలు, ఫ్రాన్సుజనసంఖ్య ౪౧లక్షలు. ౧౯౩౫సం॥పు భారతదేశపరిపాల నశాసనములోను, ఆశాసననిర్మాణమునకు ముం దుచేసిన ఆలోచనలు మున్నగువాటిలోను బ్రిటి షు ప్రభుత్వమున్ను, పార్లమెంటున్ను సంస్థాన ములోనివసించు అంతమందిప్రజలను ఎంతమా త్రము లెక్క చేయలేదు. ఇప్పుడీప్రపంచములో నున్న ఏప్రభుత్వముగాని తాముచేయు ఏపనుల లోగాని జర్మని,గ్రేటుబ్రిటను, ఇటలీ,ఫ్రాన్సు దేశములప్రజలను లెక్క చేయకుందురా!" అని "మాడరన్ రివ్యూ" పత్రిక ఆక్షేపించుచు. ఇట్లు వ్రాసినది

"ఇంతకును నిజమేమనగా, బ్రిటిషుపార్ల మెంటు భారతసంస్థానాధిపతులను భారతదేశ జాతీయతను అణుచుటకు ఆయుధములనుగ ఉప యోగించుకొనగోరినది కోరుచున్నది. బ్రిటిషు పార్లమెంటువారికి ఈసంస్థానాధిపతులు నిరం కుశులనియు, ప్రజాభిప్రాయ విముఖులనియు భారతిజాతీయతకు వ్యతిరేకులనియు తెలిసినసం గతియే. బ్రిటిషిండియాప్రజలును సంస్థానప్రజ లును ఒకటేజాతిలేక జాతులకు చెంది, సమాన భాషలను మాట్లాడుచు, సమానమతములను అవ లంబించువారలనియు, ఒకరితో నొకరు వివా హాది సంబంధములు గలవారలనియు, నొకరు వివాహాది సంబంధములు గలవారలని ఒకరితోనొకరు వ్యాపారములు చేసుకొ నువారలనియుకూడ వారలకు తెలియును. సం స్థానప్రజలు బ్రిటిషుఇండియా ప్రజలవలెనేజా తీయభావముగలవారనికూడ పార్లమెంటువారికి తెలియును. కొబట్టి బ్రిటిషు పార్లమెంటువార్ను దేశమునకు అంటగట్టిన రాజ్యాంగములో ... ాధిపతులకేరక్షణ శాసనసభకువచ్చుప్రతి ... మితిమీరి హెచ్చించినారు. ... సంస్థానముల ప్రజలపక్షమున, ఒక్క ... వచ్చుటకు అవకాశము లేకుండ ... బడినది. కొబట్టి మొత్తముమీద, బ్రిటిషు వారు చేసిన ఈరాజ్యాంగము నష్టకరమని సం స్థానప్రజలకంటె ఎక్కువ చింతించదగిన భార తీయులెవరును లేరు."

రాకపోకలు

కాంగ్రెసు నాయకుని రాక

సుప్రసిద్ధ ఆంధ్రులును, కాంగ్రెసు నాయ కులును అగు అయ్యదేవర కాళేశ్వరరావుగారు ౧౪ మెహరు ౧౩౪౫ఫ. ఉదయము బెజవాడ నుండి హైద్రాబాదునకు విచ్చేసిరి.

కొన్ని నెలలనుండి ఉత్తర హిందుస్థానము లో పర్యటన గావించుచున్న గోలకొండవాస్త వ్యులగు లెఫ్టినెంటుకర్నల్ డా॥ అషరఫుల్హఖు గారు తమస్థానమునకు చేరుకొని వారివిధులు నెరవేర్చుచున్నారు

అర్థిక మంత్రియగు రైట్ ఆనరబుల్ ర్ అ క్బరుహైదరు నవాబు గు వారుగాను ... గురువారము సాయంత్ర ము హైద్రాబాదునుండి సీమాకెళ్ళ రయు ... వారముల వరకు అక్కడనే వుండగ ... తెలియుచున్నది.

... మిస్టర మాంగ్లర్ గారు ... చేయగలరనియు ... త్రిశాక ... వెళ్లగలరనియు తెలియు చున్నది

[illegible]

పటేల్ పట్వారీ పరీక్ష ఫీజునియమము

సూబేదార్ల సమావేశాభిప్రాయము

దిస్తూరుల్ అమల్ పటేలు పట్వారియాక్ దఫా ౧౧లో పరీక్షలో కూర్చొను పటేలుప ట్వారీలనుండిగాని, తాత్కాలిక గుమాస్తాల [మింజానబు సర్కారు]నుండిగాని పరీక్షఫీజు తీసుకొనవలసిన ఆగత్యంలేనటుల వివరించి యున్నది. కాని, తాత్కాలిక గుమాస్తాలు స్థి రముగా నొకచోటయుండక మారుచు, తాను క్రొత్తగుమాస్తానని తెలిపి పరీక్షఫీజు చెల్లించ క తప్పించుకొనుచున్నారు. కావున వీరల్లనుం డీరు ౧ ప్రవేశరుసుము తీసుకొనిన ప్రభుత్వ మునకు నష్టమువాటిల్లదనియు, పరీక్షలో పా ల్గొనుటకు తాలూకాసమీప గ్రామములనుండి యు, వివిధజిల్లాలనుండి వచ్చుచుండుటచే జా గీరు, మక్తా లేక ఖాల్సా మొదలగు గ్రామో ద్యోగులనుండి తీసుకొనవలసిన ఫీజు ఇంతయ ను నియామకము లేదనియు, పరీక్షవ్యయ ముల ననుసరించి ఒకరూపాయఫీజు ఏర్పాటు గావించిన పరీక్షవ్యయములలో సౌకర్యములుం డగలవనియు, ఈరెండుసమస్యలపరిష్కరించు టకు సూబేదారుగార్ల ౨౦, ౨౧వతేదుల౧౩౪౪ ఫసలి సమావేశములో అభిప్రాయములు గైకొ నబడెను. సారాంశమిది:—

గుమాస్తాలనుండి రు ౧తీసుకొనవలయును. ఈమీదువార్లనుండి ఇదివరకువలెనే రు. ౫ లు తీసుకొనిన చిల్లరవ్యయములు, పరీక్షాధికారి మ రియు నిగ్రాన్ కార్యులఫీసు సమకూరును.

సమకూర్చిన మొత్తమును వినియోగపరచు టకు సూబేదార్లకు హక్కువుండగలదు. భూ మ్యాదాయశాఖ మాల్గుజారీ గక్తీని.౨ ౧౩౨౧ ఫసలిలోని దఫా౧౧ను సవరణచేయవలయును.

తెలంగానా ఉమీదువార్లు తెలంగానాలో తనజిల్లాలోనేగాక యితర తెలంగానజిల్లాలో కూడాపరీక్షలో పాల్గొనవచ్చును. ఇదేవిధముగ మహారాష్ట్రము ఉమీదువార్లకును ఉండును. తా లుకా అవరణలోని వాస్తవ్యుడగు ఉమీదువారు తనతాలూకా అధికారిసంతకము అభిప్రాయపత్ర ము గైకొనుట విధి.

జాగీరు లేక మక్తాలో గ్రామోద్యోగుల ప రీక్షఫీజు ఖాల్సా గ్రామోద్యోగులవలెనె చె ల్లించవలసియుండును.

ఆఖరు సేబారా భూముల హరాజు

మల్కాపురములో. ఆసిఫ్‌నగరుకు సమీపము, మురాదుషాహగారి దర్గా వద్ద

వ్యవసాయమునకు యోగ్యమైన ౩౧ భాగములుగల సర్వేనెంబరు $\frac{౩౧౫}{౩౧}$ భూమిని ౨౯-వ మెహరు ౧౩౪౫ ఫ.కి సరియైన ౧౭ వ జమాదిలవ్వల్ ౧౩౫౫ హి. శుక్రవారమురోజు ఉదయం ౧౦-౯ లనుండి ఆసిఫ్‌నగరుకు సమీప గ్రామముగు మల్కాపురములో మురాదుషాహగారి దర్గాకు మిక్కిలి సమీపమున ఆఖరువేలం (సెబారా హరాజుఖత్రె) జిరుపబడును. భూమినక్షా మొదలగునవి వేరే ప్రకటనలో కలవు. ఈభూములు హైద్రాబాదునకు సమీపమునను, ఆరోగ్యముగను, శీతోష్ణస్థితి మంచిగాయున్నది. నల్లా, ఎలక్ట్రిక్కు మొదలగునవి వుండుటయేగాక చుట్టుప్రక్కల గొప్పగొప్పవారి సౌధములు కట్టబడుచున్నవి. ఖరీదు చేయువారికి తగు వీలుగానున్నది:-

ప్రచురణకర్త,
శ్రీమదర్ రాయె లాలా గోవర్ధనదాసు
కమీషన్ హౌసు,
ఏజంటునంబరు ౫౯-౩, కోచానా ఘూరాం హాస్మతుగంజ్, సుల్తానుబజారుకు ఎదుట.

వైస్రాయికూడ పత్రికాశాసనమును వ్యతిరేకించువాడే

ప్రభుత్వమువారి వాదమును అంగీకరించుచో వైస్రాయి, గవర్నరు మొదలుకొని క్రిందిఉద్యోగులవరకు ప్రతివారును ముద్రాపకుని (Printer) యొక్క గాని, ప్రకాశకుని [Publisher] యొక్క గాని, ముద్రణా • [Press] యొక్క గాని పేర్లను బైటపెట్టకుండ విందుకు ఆహ్వాన లేఖలను, క్లబ్బునోటీసులను పంపుటచే పత్రికాశాసనమును వ్యతిరేకించినట్లు చెప్పవచ్చును'' అని బొంబాయి హైకోర్టుయొక్క ప్రధాన న్యాయాధిపతియగు సర్ జాన్ బోమెంటుగారు దత్తాత్రేయ యం. లిమ్యేకర్ గారు పత్రికా శాసనముక్రింద సతారా మేజిస్ట్రేటుగారు విధించిన శిక్షను రద్దు చేయుచు అనిరి.

పేరన్నడు ఒక్కతాలూకా కాంగ్రెసుకమిటీ జారీచేసిన ఒకకరపత్రమును ముద్రాపకునిపేరు లేనిదానిని పంచిపెట్టెనని చెప్పబడినది.

దక్షిణ హైద్రాబాదు జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలి

౨౦ వ వార్షిక కార్యనివేదిక

౧౯౧౪ క్రీ. శ.లో హైద్రాబాదులో స్థాపింపబడిన ఈమండలి అహింసాధర్మ ప్రచారము ప్రజానుకూలములగు పద్ధతులతో సాగించుచు ప్రతిసంవత్సరము తననివేదికను హిందీభాషలో ప్రకటించుచున్నది. గత (తేది ౧-౧౧-౧౯౩౪ నుండి ౩౧-౧౦-౧౯౩౫ వరకు) వార్షికనివేదిక ఇప్పుడే వెలువడినది కాని తెలుగుభాషలో దాని సారాంశము ప్రకటించి తెలుగువారికి మండలి కార్యవిధాన పరిచయము చేయుతలంపుచేత క్లుప్తముగా వివరించుచున్నాను.

భారతదేశములో ముఖ్యముగా దక్షిణప్రాంతములలో జనులు చీటికిమాటికి అమ్మవారికని దేవతలకని, దయ్యములకని, దిగదుడుపులకని ఇందుకొరకు, అందుకొరకని నోరువాయిలేని మూగపశువులను బలియిచ్చెడి రాక్షస కృత్యములకు అలవడి అహింసాధర్మమును పూర్తిగా మరచియున్నారు.

ఋతుమార్పులవలన నీరు, వాయువు చెడిపోవుటవలనవచ్చెడి కలరా, ప్లేగు, మశూచి, మొదలగు రోగములు మొదలైనవి ప్రబలినప్పుడు జనులు, పశువులు అకాలమృత్యువాత బడుచున్నారు. ఆరోగములను నివారించుటకు వైద్య సహాయమును పొందనేరక జనులు, నిర్దయులై మానవసౌభాగ్యోన్నతికి కారణములగు గొర్రెలను, మేకలను, కోళ్లను, దున్నపోతులను నిత్యమును జనముగా పవిత్రమగు జగదాంబ, మహంకాళీ మందిరముల యెదుట బలియిచ్చి నరకుచున్నారు. అట్టి దురాచారపరులకు హితవుబోధించుచు పశుబలిని మాన్పించుటకు ఈమండలి తరపున సేవకులకు నియోగింపబడిన జీవరక్షాజ్ఞాన ప్రచారకులు, అహింసాధర్మప్రచార భజనమండలి, హార్మోనియం, తబలా, ఫిడేలు మొదలగు వాద్యపరికరముల ద్వారా, మరియు కరుణాజనకమగు దృశ్యములనుచూపు సినిమాబొమ్మలు మాజిక్కు-లాంతరు ప్రదర్శనముల ద్వారా స్త్రీ సమాజములో స్త్రీ ప్రచారకురాలు ద్వారా సంవత్సరంపొడుగునా ఈ క్రింద కనబరచిన చోట్ల జీవరక్షాజ్ఞాన ప్రచారముచేసిరి.

తేది ౭-౧౧-౧౯౩౪ కలరా ప్రబలినసమయమున నల్లగొండజిల్లాలో:— ౧. నల్లగొండ ౨. సూర్యాపేట, ౩. హుజూర్‌నగర్ ౪. చివ్వెముల ౫. మిర్యాలగూడెం ౬. పెదపల్లి ౭. యల్లారెడ్డిగూడెం మొదలగు ౧౭. స్థానములలో అహింసాధర్మప్రచారము చేయబడినది.

[౧] తేది ౨-౯-౧౯౩౫ ఒకవూరులకు "మహామారి"యను దొమ్మరోగము పశునష్టము కలుగునప్పుడు ఈమండలికి వర్తమానము రాగా సూర్యాపేటవెళ్లి భజనమండలి ఉపదేశకులు బాగుగా అహింసాప్రచారము చేయుటయేగాక సూర్యాపేటయందు "జీవరక్షాప్రచారక సంఘ" మొకటిస్థాపించిరి. ఆసంఘమునకు దేశముఖ్ శ్రీమాన్ కందూరు లక్ష్మీకాంతరావుగారు అధ్యక్షులుగను, శ్రీమాన్ అవుదారి వెంకటనరసయ్యగారు కార్యదర్శిగను ఎన్నుకబడిరి. తేది ౩-౧౨-౧౯౩౫ ఆంధ్రమహాసభ (తృతీయ) ఖమ్మంమెట్టునందు జరిగినప్పుడు అక్కడను ఈమండలి మూడుదినములు స్త్రీపురుషసభ్యులకు మాత్రమేగాక చుట్టుప్రక్కల పల్లెలలోను అహింసాధర్మ ప్రచారముచేయబడెను.

[౨] తేది ౫-౯-౧౯౩౫ కలకత్తాలో కాళీఘాటువద్ద కాళీమాతమందిరము యెదుట జరుగు ఘోరపశుబలిని ఆపుచేయుటకై పండితరామచంద్రశర్మ "వీర్" అనువారు ఉపవాసవ్రతము సాగించునప్పుడు భారతదేశమునందుగల ముఖ్యమైన జీవరక్షాసంఘములతోపాటు ఈ మండలివారును ఆ ఉపవాసమునకై అహింసాధర్మ ప్రచారమునకు బోయి పల్లె నగరములను, చుట్టుప్రక్కలనుమా గ్రామమందు అనేక నగరములలోను భజనలతో మాజిక్కులాంతరు ప్రదర్శనములతో ఉపన్యాసములద్వారా సుమారొక మాసమువరకు ఉత్సాహకరమైన ప్రచారము చేసిరి.

తేది ౧౨-౨-౧౯౩౫ అహమదాబాదుజిల్లా పాలీతానాయాత్ర సమయమున రాంబోహనలు స్పెషల్ రైలులో ఈమండలి తరపున మాస్టర్ మాధవరావుగారి నాయకత్వమున ఉపదేశకులు భజనపార్టీ సభ్యులు ముగ్గురును జీవదయాప్రచారమునకై పంపబడిరి. వారు అకోలా నాగపూర్, అహమ్మదాబాదు వాంకోనేర్, జామ్‌నగరు, పాలీతానా, మొదలగు పట్టణములలోను, పల్లెలలోను, ప్రఖ్యాత నగరకీర్తనలు సార్వజనసభలు, ఉపన్యాసములు, లాంతరుప్రదర్శనముల ద్వారా ప్రజలకు జీవదయాధర్మమును బోధించుచు తిరిగివచ్చిరి.

హైద్రాబాదు, సికింద్రాబాదు [దక్షిణ] నగరములలో క్రిందకనబడిన తావులలో ప్రచార ప్రభావముచే నివేదిక సంవత్సరములో సాత్వికపూజలు జరిపినట్లు తెలియుచున్నది ౧. ఫోటా మహారాజుగంజు, ౨. పీల్‌ఖానా, ౩. మాడీబాజార్, ౪. అఫ్జలుగంజు, ౫. గోసాయి ... ౬. గోషామహల్. ౭. గౌలీగూడ, ౮. ఖైరతాబాదు, ౯. చింతలబజారు ౧౦. సోమాజీగూడెం ౧౧. అజ్జు కోఠీహాలు ౧౨. జంగంబస్తీ (ఉస్మానియాశాఖ) ౧౩. గిరద్‌బస్తీ [పురానహవేలీ] ౧౪. పంచముఖీ హనుమాన్ బస్తీ ౧౫. గొల్లగూడ ౧౬. బేగం వనగూడ. ౧౭. ఆర్యంకపేట ౧౮. ముల్లెపల్లి ౧౯. నవగ్రహబస్తీ ౨౦. జిన్సిబజారు ౨౧. కోక్నేవాడి.

ఈమండలి తరపున అఖిలభారత జీవరక్షా దినము జరుపబడెను. [తేది ౧౭-౪-౧౯౩౫] మహబూబునగర్ జిల్లాలో కంబాల గ్రామమున ఆదిహిందూసంఘ పరిషత్తు సమయమున తేది ౩౧-౫-౧౯౩౫ కాచీగూడెంలో ముస్నూరుకాపు కాన్ఫరెన్సు సమయమునను భజనపార్టీ ఉపదేశకులు వెళ్లి అహింసా ప్రచారము చేసిరి.

ఈరాష్ట్రములో ప్రతిసంవత్సరము జరుగు జాతరలు, ఉత్సవముల సమయములందు ఈ మండలితరపున అత్యంతమైన అహింసాధర్మ ప్రచారము సాగినది. తేది ౧౪-౩-౧౯౩౪ మేడిపల్లి ౨౦-౧౧-౧౯౩౪ సంగం ౧౫-౩-౧౯౩౫ అల్వాల్ ౨౪-౩-౧౯౩౫ జ్ఞానబాగ్ ౪-౪-౧౯౩౫ కాచీగూడెం ౮-౭-౧౯౩౫ శంకరబాగునందు జీవరక్షాజ్ఞాన సాహిత్యము బాగుగాపంచిపెట్టబడెను.

సికింద్రాబాదులో గంజాబజారు మహాకాళీ గుడిముందరజరుగు పశుహింస నిషేధించునట్లు ఈమండలి ప్రశంసనీయమగు ప్రచారము చేసినది:— బోలారంలో దేవీపూజ సాత్వికముగా జరిపించుటయేగాక అక్కడ "జీవరక్షాప్రచారక సంఘ" మొకటి స్థాపింపబడెను.

దైనిక ప్రచారము:— ఈమండలి తరపున భజనపార్టీ, ఉపదేశకులును సంవత్సరములోపల ౨౮ స్థానములలో నగరకీర్తన జరిపిరి.

మాజిక్కు-లాంతరు ప్రదర్శనములు ౨౦ జరిగినవి.

స్త్రీ ప్రచారకురాలు మొత్తం ౧౨౫చోట్ల స్త్రీలవద్ద ఉపన్యాసములిచ్చి ప్రచారము జేసినది.

పైరీతిగా ఈమండలి బహుదీక్షతో సక్రమమైన పద్ధతిద్వారా అహింసాప్రచారము సలిపినట్లు హిందీలో ప్రచురింపబడిన రిపోర్టునందున్నది. ప్రజలు ఈమండలి ఉత్సాహము కలిగించునట్లు ధన, మనములతో సహాయ్యముచేసి అహింసాధర్మ ప్రచారమును అభివృద్ధిపరచుటకు కర్తవ్యమును చేయుదురని నానమ్మకము.

౨౦-౭-౧౯౩౫ } ఇట్లు కం॥ స॥ మూర్తి

సూర్యాపేట "జీవరక్షా ప్రచారక సంఘసభ్యులు స్థాపితము 2—9—1935 క్రీ. శ.

కలకత్తాలో కాళీఘాటువద్ద పం. రామచంద్రశర్మ "వీర్" ఉపవాస వ్రతము బూనుట

గోలకొండ కవులసంచిక

చందాదారులకు వెల రు ౧-౦-౦

ఇతరులకు ,, ,, ౨-౦-౦

[౧౦వ పేజీ తరువాయి]

సంవత్సరముకంటె ౨౧ వేల ౧౧౩౪ రూపా యలు హెచ్చినవి.

ఉద్యోగులు

పోలీసు ఉద్యోగుల మొత్తము సంఖ్య ౩౫౦౭ వీరిలో ౧౦మంది గెజెటెడు హోదేదార్లు, ౬౪ మంది అమ్లావారు, ౩౩౩౪మంది జమెదార్లు, వీ రిలో అరబులు, పఠానులు, పాయుంపోలీసు భటులు కలరు. వీరుకాక ౯౪ గురు ఇతర ఉద్యోగులు

వీరుకాక తాత్కాలికఉద్యోగులు ౧౩౩ మంది, వీరు సినిమాగృహములలోను, సాహుకార్లవద్దను, జాగీరుదార్లవద్దను ఉంచబడినారు. ౨౪ మంది వితంతువులకు ధర్మార్థము గావతేఖా యివ్వబడినది. ఇట్టివారి మొత్తము సంఖ్య ౨౪౩

ముద్రణాలయములు, పత్రికలు

నివేదికసంవత్సరమున 2 ముద్రణాలయము లు క్రొత్తగా వెడలినవి. ౧ రిసాలా (అనగా మాసపత్రిక యనుక) క్రొత్తపత్రికలేదు. పూర్వపు పత్రికలలో ఐదు వారపత్రికలు ఉర్దూవి (౧) వైదికాన్ఫరెన్సు (౨) అల్ అజం అనునవి అపివేయబడినవి "ఆక్షేపణీయములైన వాక్యములున్నట్టివియు నగు ట్టివియు తప్పుదారి త్రిప్పునట్టివియు నగు విషయములను "ప్రకటించుట కారణమని వ్రాయబడినది. హిందూదేశములోని నాల్గవ నగరమగు హైదరాబాదు సంవత్సరము లోపల ౧ పత్రికయైన క్రొత్తది వెలువడకపోవుటకు కారణము బోధపడుటలేదు. పత్రికలకొరకు జనులు చాలమంది కోరుచున్నట్లు తెలియుచున్నది. ఈవిషయమున ప్రభుత్వమువారే ఆలోచించవలయును. కలకత్తా బొంబాయి, మద్రాసు లస్థలను పోల్చిచూడవలెను.

[౧౦వ పేజీ తరువాయి]

కొ అలంకరిస్తు ఆంధ్రజాతీయ తకీ గర్వకారణమవుతున్నారు వీరందరితో అభివందనీయులు. వారిలో ముఖ్యులు శ్రీ చింతాదీక్షితులు గుడిపాటి వెంకటాచలం, ముదిమాణిక్యం నరసింహారావు, తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి అడవిబాపిరాజు, వెంపటి నాగభూషణం తాతాకృష్ణమూర్తి కొడవటిగంటి కుటుంబరావు. శ్రీనివాసశిరోమణి, కాలూరి వెంకటరామారావు, బుర్రా వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, మొక్కపాటి నరసింహశాస్త్రిగారలు. వీరిని పేర్కొనడంలో ప్రత్యేక క్రమం యేమీగమనించలేదు. వీళ్లేకాక కాకతీయాంధ్రులకి గౌరవాన్ని సంపాదిస్తోన్న కథకులు కొందరున్నారు. వీరిలో శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు, శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు, పిశుపాటి వెంకటరమణయ్య, సురవరం ప్రతాపరెడ్డి, ఒద్దిరాజు సీతారామచంద్రరావు. ఒద్దిరాజు రాఘవరంగారావు, భాస్కరభట్ల కృష్ణారావు, బాపట్ల కృష్ణమూర్తి, వెల్దుర్తి మాణిక్యరావు, పి యస్ శర్మగార్లు ముఖ్యంగా పేర్కొనదగినవారు-వీరికి నా అభినందనాలు.

తనమాతృభాషాజ్ఞానములేని వాడెట్టి విద్యావంతుడైనను నిర్భాగ్యుడే, ఏమనవలెను? [illegible] భారతీయుడని చెప్పుదగునా?''

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

నిజాంరాష్ట్రములోని జిల్లాలలోని ఆంధ్రు[illegible] [illegible] గోలకొండ [illegible] ప్రకటన [illegible]

Vol. 11. | Thursday 3—9—1936 | No. 34

నగరపుకొత్వాలు పాలనా నివేదిక: ౧౩౪౪ ఫ.

౧౩౪౪ ఫలో మనరాజధానినగరము హైదరాబదు పోలీసువారి కార్యనివేదనము ఇటీవల ఈ [illegible] భాషలో ప్రకటింప బడినది. దీనిలోని సంగతు[illegible] చాలబోధ ప్రదములుగనున్నవి. నగరపో[illegible]సు శాఖాధ్యక్షుడగు నవాబ్ రహమతుయా [illegible]గు బహదరుయొక్క పాలనాసామర్థ్యము, శ్రద్ధను వివరించుచున్నవి. నివేదికత్వరగా ప్రకటించుటయు దానిలో ఎన్ని యోవివరముల నిచ్చుటయు ప్రశంసార్హము!

ఏదేశమందైనను ప్రభుత్వముయొక్క మొదటికర్తవ్యము ప్రజలమానప్రాణ ద్రవ్యములను కాపాడుచు శాంతినిస్థాపించుటయై యున్నది. ఇది[illegible]ముగాలేనిచో అప్రభుత్వముఉండియు లేకయు సమానమే. కనుక మననగరపుపోలీసువారి పరిపాలనము గతవత్సరమున నెట్లుండెనో తెలిసికొనుట చాల అవసరమగు సంగతి.

ప్రత్యేకము లగు ఏర్పాటులు [illegible] రము

నివేదికవత్సరమున, సికింద్రాబాదు నగ[illegible] జరిలో హిందూ మహమ్మదీయ కలహములేరవడగియుండినందున, మననగరమున నట్టివి కట్టులు సంభవించకుండుటకై ప్రత్యేకములగుపందొబస్తులు చేయవలసివచ్చినది. [౧] రంజాను పండుగ, బక్రీదుపండుగలలోను [౨] [illegible] లలోను [౩] వినాయకచవితి ఉత్సవ[illegible]క అనే [౪] కాలాశేషుర్సులోను మాత్రమే[illegible] కాక ఇతర సందర్భములలోను చాలజాగరూ ప్రజల ఏర్పాటుల చేయబడినవి మొత్తము [illegible] ప్రప పోలీసు అధికారులయెడను, [illegible]ముగానున్న భుప్రభుగారియెడను విశ్వాసము [illegible] కానవచ్చినవని ట్లు నిదర్శనములు స్పష్టముగా ప్రకటించినారు కొత్వాలుగారు సంతోషపడెయును.

కొత్వాలుకార్యా[illegible]రములు జరిగిన దీనియందు, కొన్ని [illegible]ల కార్యాలయము ననియు, క్రిందియుండ[illegible]గినవనియు తెలియుచు లలోకూడ మార్పులు[illegible] చవలసిన మనుష్యులు చున్నవి. నగరానియు పెరిగినదానిని పరిశీలన సంఖ్య అవసరముగా[illegible] ఉపహారగృహములు మాదకగ్గించిరి. [illegible] [illegible] అవసరమని [illegible] [illegible] క్రమపరచుట విధింపబడినవి. [illegible]లారీలు, ౮ మోటారుసైకిళ్లు [illegible] ఇప్పించబడినవి. నగరపు [illegible] [illegible] ప్రదేశవైశాల్యము ౨౪ చదర [illegible] ఈవిశాలభూభాగమును పరిశీల [illegible] అవక్రీడలు [illegible] మరచుటకు సైపరికరములు అవసరమైనవి.

క్రైస్తవ జమాదారులకొరకు ప్రత్యేకనిర్ణయించబడినదని నివేదికలో కలదు. "క్రైస్తవ జమాదారులేల కావలవచ్చిరో తెలియదు. దీనిలో మతమునకు ప్రాధాన్యత ఏలకలుగవలయును? హి మవులు, మహమ్మదీయులు ఈకార్యమునకు పనికిరాకపోయిరా? ఇందలి పరమార్థమును స్ఫురించుటలేదు. "ఉద్యోగకమిటీ సమకూర్చుటయందు వీరుచాల ఉపయోగకారులని ఋజువైనది" అని చెప్పబడినది. ఈవాక్యమువలన గూడ ఉద్దేశము స్పష్టపడుటలేదు. మహాదృష్ట [illegible] ఉద్యోగమునకు సామర్థ్యము ప్రధానముకాని తోచుటలేదు! ప్రభుత్వమువారి దృష్టిలోనైనా బోధపడుటలేదు!!

ఇదివరకు కొత్వాలు కార్యాలయములో నిచ్చువరఖాస్తులపైన ఒకఅణా టికెటు పెట్టవలసి ఉండెను. [illegible] నిర్ణయించబడినది. ఇదిమంచిపనియే! ఇంతికాలముదీని నేలయుంచిరో తెలియదు. మేమెరిగినంతవరకు ఎచ్చటను పోలీసులో రఖాస్తులిచ్చుటకు స్టాంపు అవసరముగా నుండలేదు. మనజిల్లాలలోకూడలేదు. ఎట్లైననేమి? అసలుపోకపోవుటకంటె ఆలస్యముగాపోయినను మంచిదేకదా.

మరియొక సంస్కరణమేమనగా, కొత్వాలీ పంచనామాలలో విద్యార్థులను పంచులుగా [illegible]లచకుడదను నియమము ఏర్పడినది. ఇదివిద్యార్థి [illegible] ఇట్టివే స్కూ[illegible]కలుగకుండచేసిన మంచిదే[illegible]కొన్ని జరిగినవి. [illegible] సంస్కరణములు

రాకపోకలు

వీనిని క్రమపరచు ఏర్పాటులుబాగుగా జరిగినవి. ఈసందర్భమున నివేదికలోని కొన్ని అంకెలుమనకు తెలిసికొనదగినవికలవు. హైదరాబాదు, సికింద్రాబాదు. అత్రాపులు[illegible]లలోకలిసి మోటారుబండ్లు, మోటారు సైకిళ్లమొత్తము సంఖ్య ౧౦ వేలున్న. బొంబాయిలోవీనిసంఖ్య ౧౨ వేలట! మననగరములో సైకిళ్లసంఖ్య ౭౦ వేలకంటె ఎక్కువయట! ప్రపంచములోని ఏనగరమునందును, ఒకకోపనుహాగను (Copan Hagan) నగరమునతప్ప [ఈనగరముయూరప్ ఖండములోని డెన్మార్కుదేశమునకు రాజధాని] ఇంతటిగొప్ప సంఖ్యలేదు!

కొన్ని క్రొత్త ఏర్పాటులు అవసరము

నగరములో నిప్పుడు గలవిభాగములను మార్చవలసియున్నది. నేరముల పరిశోధన క్రమములుకొన్ని ఏర్పరుపవలసియున్నది. మోటారుకార్ల విషయములోకూడ మార్పులుకావలసియున్నది రాత్రియంతయు దీపములుంచవలసియున్నది. ఇప్పుడు దీపములురోడ్లపైన అర్ధరాత్రికిముందే ఆర్పివేయబడుచున్నవి. అనగా దొంగపాట్లవరకు దీపములులేక తస్కరములకయులకు అనుకూలములు కలుగుటయు. పోలీసు కావలివారొత్రమున మోటారుబండ్లరాకచే ప్రాణాపాయము కలుగుటయు జరిగినది ౧౪ మెహరునాడు దీపములేనందున ఒకపోలీసుజవాను మోటారుతాకిడికి చనిపోయెను. న్యాయస్థానములో మోటారుడ్రైవరుపైన నేరమారోపించి చాలాను చేయుగా, వెలుతురుతగినంతలేని కారణమునవలన నిందితునకు (ముల్జిముకు) అనుమానపులాభమును దొరికి అతడుతప్పించుకొనెను!

"పెట్లబురుజు" మైదానములో పోలీసుజవానులకు "లాఠీచార్జి" పద్ధతి నేర్పబడినది! ఇది యొక సంస్కరణము. ఇప్పుడు మనదేశములో నిట్టిసన్నాహముతో అవసరముకలుగుటలేదు. కాని ముందెప్పుడైన కలుగునేమోనని ఈపని మనజవానులకు రాకుండ ఉండగూడదని నేర్పించిరి. మంచిపనియే!

జనన మరణములలో, మొదటివాని సంఖ్య పూర్వవత్సరముకంటె హెచ్చినది! రెండవవాని సంఖ్య తగ్గినది. జననములసంఖ్య షహరేవరు నెలలో అది హెచ్చుగా నున్నప్పుడు ౨౨౨. [illegible]లో అతితగ్గుగా నున్నప్పుడు ౪౬౬ మరణముల సంఖ్య. అర్ది బెహిష్తు నెలలో అతివిస్తారముగా నున్నప్పుడు ౧౦౪౭ అమర్దాదులో అతితగ్గుగానున్నప్పుడు ౪౪౭. ఇది మనము తెలిసికొనదగిన సంగతియే. కాని మొత్తము సంవత్సరములో జననములు ౬౬౩౯; మరణములు ౭౬౫౯. అనగా చావునకే [illegible] "హెచ్చు"

నేరములు

వీనివివరమును ఈక్రిందగలవు:—

క్రమ సంఖ్య	విధము	౧౩౪౪ ఫలో	౧౩౪౩కంటె తగ్గు హెచ్చు
౧	ప్రభుత్వవిరోధము	౫౯	—౧౫
౨	శరీరమువిషయము	౩౧౯	—౯౪
	నవి.		
౩	ద్రవ్యము ,,	౧౫	—౯
౪	[illegible]శరీరవిషయమువిరుద్ధ	౨౯	—౧౦౭౨
౫	"ద్రవ్య..	౧౨౭౧	—౩౪౩
౬	చిల్లర	౧౧౪౯	౨౬

మొత్తముమీద హెచ్చే [illegible]కలదు. సంఖ్య ౧౪౯౬. నేరములసంఖ్య హెచ్చుటకు కారణము "బాజాబితా రిజిస్ట్రేషను పద్ధతి జారీఅగుట" అని నివేదికలో కలదు. ఇది స్పష్టముగా తెలియుటలేదు.

ఈసందర్భమున నొకసంగతి తెలిసికొనదగినదైయున్నది. "ప్రభుత్వ విరోధము" అనగా "రాజద్రోహము" అని భావించరాదను. రాజద్రోహము నేరము మ. ఘ. న. మన ప్రభువుగారి రాజ్యములో ఎచ్చటను—బీరారు రాష్ట్రములో సంగతి మాకు తెలియదు—జరుగలేదు. ఇది మన రాష్ట్రపు ప్రజలయొక్క నియమబద్ధ స్వభావమును, అచంచలప్రభుభక్తిని చాటుచున్నది. కానేరములు సాక్ష్యములతప్పుసృష్టి, సర్కారి నౌకరునని చెప్పుట మొదలగునవి నివేదికవత్సరమున నూటికి [illegible] నేరములు (మరాదు) తీయబడినవి. నూటికి [illegible] న్యాయస్థానములో గెలిచినవి. నిందితులకు శిక్షపడినవి నూటికి [illegible].

ఈవత్సరమున దొంగిలింపబడిన ఆస్తి మొత్తము: రు ౧లక్ష ౧వేయి ౫౦౩ పైచిల్లర, వానిలో ఒరామమళయినవాలు రు ౩౪వేల ౭౦౩ పైచిల్లర. అనగా నూటిలో ౩౪చొప్పున పోయినద్రవ్యము దొరికినది: ఇది అసంతృప్తికరమైన విషయము కాదని మాతలంపు.

గొప్పనేరము

నివేదికవత్సరమున జరిగిన గొప్పనేరములలో మూడు నివేదికయందు వివరింపబడినవి

(౧) నర్సిగా అను హరిజనుడు వానిభార్యయగు [illegible]డి అను ౧౨ఏండ్లభార్యను కత్తితో కుత్తుకకోసి చంపెను యావజ్జీవ ద్వీపాంతర శిక్ష అయినది. కారణము భార్యవర్తనముగూర్చి అనుమానము.

(౨) జిన్నా నారాయణ అను ౧౬ సంవత్సరముల వైశ్యబాలునికి విషప్రయోగము చేసి చంపుట. ఇది ద్రవ్యముకొరకు చేసిన హత్య. ౭౫ వైశ్య కుటుంబమువారి పోషణ హ్యాదమత్యము బయటబడినది. [illegible] [illegible]పాదనకొరకే.

(౩) సయ్యదుమహమూదుఅలీ అను దర్జా వకీలు, తనయింటిలో [illegible] అన్నలు [illegible] రూపాయిల జీతము [illegible] [illegible] మాదిగపిల్ల [illegible] [illegible]చారము [illegible] [illegible]తో బలాత్కార సంభోగ[illegible]ము చేయుట, ఈరాక్షస కృత్యము చేసిన వకీలునకు ౫ సంవత్సరముల ఖైదుశిక్ష [illegible]దినది. అపీలులో తగ్గించి ౨సంవత్సరములు చేసినారు.

(౪) నూరుమహమ్మదు [illegible]గుఅను పంజాబు దేశీయుడు నగరములోని ఇద్దరు నవాబుల [illegible]వీడీలలోను, ఇ[illegible]ద్దరు గొప్ప అధికారుల యిండ్లలోను ౭వే[illegible]ల రూపాయిల బంగారు [illegible] దొంగిలించి పట్టుపడెను. ఇతని ఖామానుల్ [illegible]కారము పంజాబుప్రభుత్వమువారి [illegible] అప్పగించబడినాడు. ఇతనిని ఇక్కడికి రప్పించు వ్యవహారము జరుగుచున్నది.

(౫) నగరములోని [illegible] ఇంగ్లీషు సదరుటపాఖానాలోనికి [illegible] [illegible]తివేళరగ [illegible]మాఅయిన [illegible] [illegible] [illegible]కెల ౭౫౬రూపాయలున్నట్టు కలవాని [illegible] దొంగిలించిరి. చోరమహాశయులు ఎవ్వరో, గోలకొండ పటాలపు [illegible] పంజాబుదేశ[illegible]మున్న ముగ్గురు సవానులు [illegible]లోని [illegible] జిల్లావాసులు. వీరు [illegible] రూపాయి [illegible] [illegible] కార్మాగారాలతో శిక్షింపబడిరి.

[illegible]ంపా నేరములు

నివేదికవత్సరమున ఈనేరములు భాగింపబడినవి: [illegible] నిందితులు [illegible] శిక్షా విధింపబడిన. [illegible] [illegible] [illegible] రు [illegible] పైచిల్లర, ఈసంగతి [illegible] సంఘములవారికి సంతోషప్రదములగుగాక! ఈనేరములనుపట్టి పోలీసువారికిచ్చుటలో మన నగరములో జంతుహింసా నివారణసంఘమువారి పక్షమున పనిచేయుచున్న ఉద్యోగి సహాయము అమూల్యమని తెలియుచున్నది కాని నివేదికలో నీసంగతి కానవచ్చుటలేదు!

అగ్నివలన నష్టము

ఈసంవత్సరమున (౧౩౪౪ఫ) అగ్నివలన నష్టము రు [illegible]. [illegible]లో గద్వాలమహారాణిగారి మోటారుకారు [illegible]వేలు [illegible] మిగత చాలకొద్దియే. [illegible] మోటారుకారు డ్రైవరుయొక్క [illegible] అజాగ్రత్తవలన కాలిపోయినదని నివేదికలో కలదు.

అకస్మిక మరణములు

వీనిసంఖ్య గడచిన ౫ సంవత్సరములలో [illegible]ట్లున్నవి:—

౧౩౪౦ఫ	౧౩౪౧ఫ	౧౩౪౨ఫ	౧౩౪౩ఫ	౧౩౪౪ఫ
౧౦౭	౧౦౩	[illegible]	౧౧౬	౧౧౪

ఈ తుదిసంఖ్యలో, కరచుటవలన పడుటవలన ౨ నీటిలో మునుగుటవలన ౩౩ అగ్నిజ్వాలవలన ౨౪ ఇతర ఆకస్మిక మరణము [illegible] ఆత్మహత్యవలన ౨౭ అయియున్నవి. ఆత్మహత్యలలో ౬ స్త్రీలవి. [illegible] [illegible] ప్రకారము [illegible] ప్రాణములు [illegible] [illegible]

వ్యాఘ్రములు

నగరమున కొత్వాలీక్రింద [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]